జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 3 నవంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :289 | పేజీలు : 12 | వెల : 3/-

PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 ; సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 ; చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏజెన్సీ/కరస్పాండెంట్ ఇంటర్వ్యూలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967



దీపావళికి గ్రీన్ క్రాకర్స్‌కు సుప్రీంకోర్టు ఓకే!

- నవంబర్ 7, 8 తేదీల్లోనే అనుమతి.. రోజుకు రెండు గంటలు మాత్రమే
- ఉదయం 6-7 గంటలు.. రాత్రి 8-10 గంటల వరకు అవకాశం
- ఆస్పత్రులు, విద్యాసంస్థల పరిసరాల్లో 300 మీటర్ల వరకు నిషేధం
- నవంబర్ 9 నుంచి మళ్లీ పూర్తి స్థాయి నిషేధం



భారత వైమానిక దళానికి కొత్త అధిపతి

- 29వ చీఫ్‌గా అశుతోష్ దీక్షిత్
- ఎయిర్ చీఫ్ మార్షల్‌గా బాధ్యతల స్వీకరణ
- ఏపీ సింగ్ స్థానంలో నియామకం
- నాలుగు దశాబ్దాల సైనిక సేవ.. 3,300 గంటలకు పైగా విమానయాన అనుభవం
- ఆపరేషన్ సింధూర్‌లోనూ కీలక బాధ్యతలు

ప్రతి మండలంలో కూటమి జెండాలు రెపరెపలాడాలి



జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం

రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ స్థానాలనూ కైవసం చేసుకోవాలని లక్ష్య నిర్దేశం

కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచన

పట్టణ స్థానిక ఎన్నికల కౌంటింగ్‌లో అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం

తుఫాన్ల సమయంలోనూ ఎన్నికలు, పాలనపై ఏకకాలంలో దృష్టి సారించామన్న సీఎం

అమరావతి

రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి జెండాలు రెపరెపలాడాలని, ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కూటమి పార్టీల ముఖ్యనేతలతో ఆయన సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్‌తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాలనూ కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని, అందుకు అనుగుణంగా జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవాలని లక్ష్యం నిర్దేశించారు. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానికంగానూ ఎన్డీఏ ప్రభుత్వమే ఉంటే అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రతి ఇంటికీ సంక్షేమం - మిగతా 3లో



రోడ్డు పనుల్లో పెను విషాదం..

- విద్యుదాఘాతంతో 8 మంది కార్మికులు మృతి!
- 11 వేల వోల్టుల విద్యుత్ తీగలకు తగిలిన నిర్మాణ యంత్రం
- రాజస్థాన్‌లోని ఝుంఝునూ జిల్లాలో ఘోర ప్రమాదం
- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని సీఎం భరోసా
- ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశాలు

ఏపీ పుర పోరు: ముగిసిన రీపోలింగ్

- రేపు ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం
- ఏపీలోని 13 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసిన రీపోలింగ్
- రేపు (మంగళవారం) ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 138 కేంద్రాల్లో కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- టీడీపీ కూటమి, వైసీపీకి అత్యంత కీలకంగా మారిన పుర ఎన్నికల ఫలితాలు



అమరావతి


ఆంధ్రప్రదేశ్‌లో ఉత్కంఠ రేపిన పట్టణ స్థానిక సంస్థల (ఖూదీ) ఎన్నికల ప్రక్రియ తుది అంకానికి చేరుకుంది. నవంబర్ 1న జరిగిన ప్రధాన పోలింగ్‌లో వివాదాలు తలెత్తిన 13 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన రీపోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పుడు ఓట్ల లెక్కింపుపై పూర్తి దృష్టి సారించింది. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. నవంబర్ 1న - మిగతా 3లో

బీజేపీ ప్రచారం బూమరాంగ్.. దిల్లీలో యథావిధిగా మార్కెట్లు!



- ఇండియా కూటమి ర్యాలీతో వ్యాపారాలకు నష్టం లేదన్న కాంగ్రెస్
- దుకాణాలు తెరిచే ఉన్నాయి.. కొనసాగిన కొనుగోళ్లు
- బీజేపీ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టారు: జైరాం రమేశ్
- స్థానిక వ్యాపారులకు అండగా నిలవాలని రాహుల్ పిలుపు

ఏపీ రెండు రకాల వైపరీత్యాలతో సతమతమవుతోంది



- తక్షణమే సాయం అందించండి
- కేంద్రబృందంతో చంద్రబాబు
- అర్నబ్ తుపాను నష్టం అంచనా వేసేందుకు ఏపీలో పర్యటిస్తున్న కేంద్రబృందం
- కేంద్రబృందంతో సమావేశమైన సీఎం చంద్రబాబు
- అర్నబ్ తుపాను వల్ల ప్రాథమికంగా రూ.4,526 కోట్ల నష్టం వాటిల్లినట్టు చంద్రబాబు వెల్లడి
- రాష్ట్రానికి త్వరితగతిన సాయం అందించాలని కేంద్ర బృందానికి సీఎం విజ్ఞప్తి

అమరావతి

అర్నబ్ తుపాను కారణంగా రాష్ట్రానికి ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.4,526 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్ర బృందంతో సోమవారం ఆయన సమావేశమై పరిస్థితిని వివరించారు. ఈ కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుపాను సమాచారం అందిన వెంటనే స్పందించి, నష్టాన్ని అంచనా - మిగతా 3లో



ఎస్ఐఆర్ దెబ్బ..

ఐదు రాష్ట్రాల్లో 2.28 కోట్ల ఓట్లు మాయం!

- ఓటరు జాబితాల సవరణతో భారీగా తగ్గిన ఓటర్ల సంఖ్య
- ఐదు రాష్ట్రాల్లో 18.71 కోట్ల నుంచి 16.43 కోట్లకు తగ్గుదల
- ఉత్తరప్రదేశ్‌లోనే 2.04 కోట్ల ఓటర్లకు కోత
- అర్హులైన వారికి మరో అవకాశం కల్పిస్తామన్న ఈసీ

రాప్తాడు బాలికపై దాడి.. ప్రభుత్వ వైఫల్యమే కారణం



- బెంగళూరులో బాధితురాలికి పరామర్శ
- వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- బాలిక కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- వైద్యం ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలి
- గంజాయి, మద్యం విక్రయాలపై నియంత్రణ ఏదని ప్రశ్న

బెంగళూరు

అనంతపురం జిల్లా రాప్తాడులో పాఠశాల బాలికపై జరిగిన దాడి ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల వినియోగం, గంజాయి విక్రయాలు పెరిగిపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే పాఠశాలల్లోనూ విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతోందని విమర్శించారు. బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలికను జగన్ పరామర్శించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో ఆరోగ్య పరిస్థితిపై ఆరా: రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓ వ్యక్తి రంపంతో దాడి - మిగతా 3లో

డోన్‌లో దౌర్జన్యాలు అరాచకాలు,(బుగ్గన)





డోన్ ప్రజా జ్యోతి నవంబర్ 1, మహిళా అభ్యర్థులని కూడా చూడకుండా వేధింపులు.. టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట బుగ్గన రాజారెడ్డి ధర్నా నంద్యాల జిల్లాడోన్ మున్సిపల్ ఎలక్షన్లలో ఆదివారం పోలింగ్ కేంద్రాల దగ్గర ఓటర్లు తమ ఓటు వినియోగించుకోవడానికి భారీ ఎత్తున హాజరయ్యారు పోలింగ్ కేంద్రాల దగ్గర తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన తప్పులను ఎత్తిచూపుతూ డోన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో అభ్యర్థులతో కార్యకర్తలతో బుగ్గన రాజారెడ్డిధర్నాకు కూర్చున్నాడు, బుగ్గనమాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు మంటగలుస్తున్నాయని, పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఎన్నికల వ్యవహారాలు సాగుతున్నాయని మండిపడ్డారు. వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థులను అడుగడుగునా ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా, ఇతర మండలాల నుంచి జనాలను రప్పించి దొంగ ఓట్లు వేయిస్తున్నారంటూ ఆయన తీవ్రంగా ఆరోపించారు.మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార పక్షం అడ్డదారులు తొక్కుతోందని బుగ్గన రాజారెడ్డి విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల మద్దతుతో గెలవాల్సింది పోయి, ప్రత్యర్థి అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం,ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు కలిగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న కౌన్సిలర్ మహిళా అభ్యర్థులను బయటికి నెట్టేయడం వాళ్లను దిగజారి మాట్లాడడం,దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు, పోలీసుల తీరుపై అధికార పార్టీకి వెన్నుముక్కలా పనిచేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు,ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాల్సిన అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భయభ్రాంతులను చేస్తూ. పోలీసులను అడ్డుపెట్టుకొని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో ఇలాంటిఎన్నికల విధానాన్ని తాను ఎన్నడుచూడలేదని తెలిపారు.వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఎదురవుతున్న అక్రమాలపై అధికారులు స్పందించాలని, అభ్యర్థులకు రక్షణ కల్పించి న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం. దాన్ని అపహాస్యం చేయొద్దు!

ఎన్నికల్లో ప్రజల తీర్పే అంతిమమని, ఓటర్ల స్వేచ్ఛను హరించే చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారతాయని బుగ్గన రాజారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. డోన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

చిన్నర్కూర్‌లో జనసేన అభ్యర్థి సోడే రమాదేవికి పెరుగుతున్న ప్రజాదరణ!







గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి మహిళలు, గ్రామస్తుల భారీ భాగస్వామ్యంతో హోరెత్తుతున్న ఎన్నికల ప్రచారం

కూనవరం నవంబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు) చిన్నర్కూర్ ఎంపీటీసీ స్థానంలో కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన సోడే రమాదేవి విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం జోరందుకుంది. తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ మద్దతుతో జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోడే రమాదేవికి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలను కోరుతున్నారు. గ్రామంలో రోజురోజుకూ ప్రచార జోరు పెరుగుతుండగా, అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటూ అభ్యర్థి విజయానికి తమ వంతు కృషి చేస్తున్నారు. ఇంటింటి ప్రచారంతో పాటు గ్రామంలోని ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను కలిసి మద్దతు కోరుతున్నారు.మహిళల మద్దతు.. గ్రామస్తుల ఆదరణ.. ప్రచారంలో ఉత్సాహం.. వెరసి చిన్నర్కూర్‌లో ఎన్నికల వాతావరణం రోజుకో మలుపు తిరుగుతోంది. గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి సోడే రమాదేవిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచార శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నాయి.

ప్రజా సేవే లక్ష్యంగా నందికొట్కూరు మండలం జడ్పీటీసీ బరిలో బోయ రవి

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ..

గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి

ప్రజా జ్యోతి నందికొట్కూరు ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడంతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడమే తన ప్రధాన లక్ష్యమని నందికొట్కూరు మండలం స్వతంత్ర జడ్పీటీసీ అభ్యర్థి బోయ రవి తెలిపారు. ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో నందికొట్కూరు మండలం జడ్పీటీసీ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు. పదవులు ఆశించి కాకుండా ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో రాజకీయ రంగంలోకి అడుగుపెట్టినట్లు తెలిపారు.బోయ రవి విద్యావంతుడు. బి.ఏ. డిగ్రీ పూర్తి చేసిన ఆయన గతంలో మెడికల్ మార్కెటింగ్ రంగంలో వృత్తిని కొనసాగించారు. వృత్తిపరమైన అనుభవంతో పాటు వివిధ ప్రాంతాల్లో ప్రజలతో పరిచయాలు ఏర్పరచుకొని, వారి సమస్యలు, అవసరాలను తెలుసుకునే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వాల్మీకి సంఘం కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ సామాజిక కార్యక్రమాల్లో తనదైన పాత్ర పోషిస్తున్నారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక ఆసక్తి కలిగిన బోయ రవి పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, అవసరమైన వారికి తన వంతు సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. నందికొట్కూరు మండలం జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రధాన కారణం ప్రజలకు మరింత చేరువగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమేనని బోయ రవి వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా



పనిచేయాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. విద్యావంతుడిగా, సామాజిక కార్యక్రమాల్లో అనుభవం కలిగిన వ్యక్తిగా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని బోయ రవి తెలిపారు. యువతకు ప్రోత్సాహం, పేద కుటుంబాలకు అండగా నిలవడం, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజల సహకారం ఉంటే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఎన్నికల అధికారులు కేటాయించిన గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని బోయ రవి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రజలు తనకు ఒక అవకాశం కల్పించి ఆశీర్వదించాలని కోరారు. ప్రజలు అందించే ఆదరణ, సహకారంతో ప్రజాసేవకు అంకితమై పనిచేస్తానని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన ముందున్న లక్ష్యమని బోయ రవి తెలిపారు.

నూతన వదూవరులనుఆశీర్వదించిన బీసీ ఇందిరారెడ్డి



కోవెలకుంట్ల:నవంబర్=02ప్రజాజ్యోతి కోయిలకుంట్ల మండలం గుళ్లదుర్తి గ్రామానికి చెందిన శ్రీమతి కర్నాటి జయమ్మ మరియు పరమేశ్వర రెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు కోయిలకుంట్ల పట్టణంలోని శ్రీ వీరభద్ర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

అక్షరాలా... ధైర్యానికి నిలువెత్తు రూపం నువ్వు లక్ష్మీ



నంద్యాల :నవంబర్=02 ప్రజాజ్యోతి రాప్తాడు గటనలో కళ్లముందే రంపం మిషన్‌తో ఉన్మాదిలా దాడికి దిగిన వ్యక్తిని చూసి అందరూ భయంతో వెనక్కి తగ్గుతున్న సమయంలో, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తోటి స్నేహితురాలి ప్రాణాలను కాపాడేందుకు ఎదురొడ్డి నిలబడిన నీ సాహసం నిజమైన వీరత్వానికి నిదర్శనం సంఘటన జరిగిన తర్వాత మైకుల ముందు చేసే హెచ్చరికల కంటే, ఆపదలో నువ్వు చూపించిన ధైర్యం ఎన్నో రెట్లు గొప్పది. నీ సాహసం సమాజానికి ఒక బలమైన సందేశం తోటి స్నేహితురాలి ప్రాణాలను కాపాడే క్రమంలో రక్తం చిందించి గాయపడినా వెనుకడుగు వేయని నీ తెగువకు హృదయపూర్వక అభినందనలు లక్ష్మీ... నువ్వు కేవలం ఒక అమ్మాయివి కాదు, అన్యాయాన్ని ఎదిరించే ధైర్యానికి ప్రతిరూపానివి. నేటి సమాజంలోని ప్రతి ఆడబిడ్డకు నువ్వు ఒక స్ఫూర్తి నువ్వు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. నీ ధైర్యానికి, నీ మానవత్వానికి శతకోటి వందనాలు

సోమవారంనుంచి సదరం స్లాట్ బుకింగ్

సచివాలయాలు, 'మన మిత్ర' వాట్సాప్ ద్వారా సేవలు



నంద్యాల:నవంబర్=02 ప్రజాజ్యోతి దివ్యాంగులు సదరం ధ్రువపత్రాలు పొందేందుకు ముందస్తు స్లాట్ నమోదుకు నేటి నుంచి ప్రభుత్వం అవకాశం కల్పించింది. గ్రామ, వార్డు కార్యాలయాలు, 'మన మిత్ర" వాట్సాప్, ఏపీ సేవా సిటిజన్ పోర్టల్ ద్వారా సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. 21 కేటగిరీల్లో వైకల్యాలకు వేర్వేరుగా స్లాట్లు కేటాయించనున్నారు. యాసిడ్ దాడి, అభ్యాస వైకల్యం, ఆటిజం, బహుళ వైకల్యం వంటి కొత్త కేటగిరీలకు వేర్వేరుగా స్లాట్లు నమోదు చేసుకోవాలి. స్లాట్ నమోదుకు వెళ్లేవారు ఆధార్ కార్డుతో పాటు దానికి అనుసంధానమైన ఫోన్ నంబర్ కూడా వెంట తీసుకెళ్లాలి.

మన మిత్ర వాట్సాప్ నంబరు 9552300009

మండలం అభివృద్ధికి పాటుపడదాం జడ్పిటిసి అభ్యర్థి మఠం అక్కమాదేవి



నందవరం, నవంబర్ 02(ప్రజా జ్యోతి): ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థి అక్కమాదేవి, ఎంపీటీసీ అభ్యర్థి గొల్ల రాధమ్మ అన్నారు .మండల పరిధిలోని పొనకలదిన్నె గ్రామంలో ఇంటింటా తిరుగుతూ మండల అధ్యక్షులు కాశీం వలి, టిడిపి సీనియర్ నాయకులు బండే గురుస్వామి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకొని సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గత ప్రభుత్వ హామీల అమలులో ప్రజలకు అన్యాయం జరిగిందని, సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ గా అందుతున్నాయని ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపిస్తే ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీ రాములు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు బాలికపై దాడి.. ప్రభుత్వ వైఫల్యమే కారణం

-మొదటిపేజీ తరువాయి

చేయడంతో తీవ్రంగా గాయపడిన బాలిక ప్రస్తుతం బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆస్పత్రికి వెళ్లిన జగన్ వైద్యులతో మాట్లాడి బాలికకు అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి, కోలుకునే అవకాశాలపై ఆరా తీశారు. అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మత్తుపదార్థాల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ: ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రంపం వంటి ప్రమాదకరమైన ఆయుధంతో ఓ వ్యక్తి పాఠశాలలోకి ప్రవేశించి బాలికలపై దాడి చేయడం ఆందోళనకరమన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. గ్రామాలు, వీధుల్లో గంజాయి, అక్రమ మద్యం విక్రయాలు విస్తరించాయని ఆరోపించారు. మత్తుపదార్థాలు యువతకు, పిల్లలకు సులభంగా అందుబాటులోకి వస్తున్నాయని విమర్శించారు. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని, పాఠశాలల్లోకి బయటి వ్యక్తులు ప్రవేశించకుండా భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు ఇవ్వాలి:



బాలిక కుటుంబానికి కూటమి ప్రభుత్వం రూ.50 లక్షల ఆర్థిక సాయం అందించాలని జగన్ డిమాండ్ చేశారు. బాధితురాలి వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరించాలని కోరారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందకపోతే వైఎస్సార్సీపీ తరఫున వైద్య సహాయం అందిస్తామని, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం పరిహారం అందించకపోయినా, వైఎస్సార్సీపీ తిరిగి అధికారంలోకి వస్తే బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు అందిస్తామని చెప్పారు.

రాజకీయ కక్ష సాధింపు వల్లే ఘటనలంటూ ఆరోపణ:

బాధిత బాలిక చిన్నాన్న వైఎస్సార్సీపీకి చెందిన వ్యక్తి, మండల కన్వీనర్గా ఉన్నారని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం అమలవుతోందని ఆరోపిస్తూ, గత 15--16 నెలల్లో ఇలాంటి ఘటనలు తొమ్మిది చోటుచేసుకున్నాయని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో మద్యం, గంజాయి విక్రయాలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అయితే ఈ ఆరోపణలపై ప్రభుత్వ స్పందనను కథనంలో చేర్చాల్సి ఉంది.

బాలిక కోలుకుంటుందని వైద్యుల భరోసా:

బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు సానుకూలంగా స్పందించారని జగన్ తెలిపారు. దేవుడి దయతో బాలిక త్వరగా కోలుకుంటుందని వైద్యులు చెప్పడం కొంత ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. బాలికకు మెరుగైన వైద్యం అందించాలని, కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందించాలని మరోసారి ప్రభుత్వాన్ని కోరారు.

బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటరు తీర్పు-
వైఎస్ఆర్సీపీకి ఫలితాలు కీలకం

విజయవాడ : ఆంధ్రప్రదేశ్లోని పట్టణ స్థానిక సంస్థలు, కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ పర్వం ముగిసింది. మున్సిపల్ పరిధిలోని పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ప్రధాన అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో భద్రమైంది. క్షేత్రస్థాయి నుంచి అందుతున్న సమాచారం , పోలింగ్ సరళిని విశ్లేషిస్తే.. ఎన్నికల సమరం దాదాపు ఏకపక్షంగానే సాగిందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అధికార ఎన్డీయే కూటమి సమన్వయంతో, అత్యంత ఉత్సాహంగా ఓటర్లను పోలింగ్ బూతులకు తరలించగలిగితే, వైఎస్సార్సీపీ శ్రేణులు మాత్రం మొదటి నుంచి ఆ స్థాయి వ్యూహాత్మక ఉత్సాహాన్ని ప్రదర్శించలేకపోయాయని భావిస్తున్నారు.వాస్తవానికి ఈ పురపాలక సమరంలో పోటీకి దిగడంపై వైఎస్సార్సీపీ కేడర్లో ప్రాథమికంగా కొంత సందేహాలు నిలిచాయి. ఓటమి చవిచూసిన తర్వాత ఏర్పడిన నిరాశ, ఆర్థిక , లీగల్ ఒత్తిళ్ల కారణంగా పోటీకి దిగేందుకు స్థానిక నేతలు వెనుకాడారు. అయితే, పార్టీ ఉనికిని చాటుకోవడానికీ, కేడర్ చేజారకుండా చూడటానికి ఎన్నికల బరిలో నిలవాల్సిందేనని అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పోటీలో నిలిచారు. పోటీపడినప్పటికీ గెలుపును నిర్దేశించే ఎలక్షన్ మేనేజ్మెంట్ , నిధుల సమీకరణ , ముమ్మర ప్రచారంలో అధికార కూటమిని ఢీకొట్టే స్థాయిలో వైసీపీ సీరియస్గా దృష్టి సారించలేకపోయిందనే అభిప్రాయం వినిపిస్తోంది. స్థానిక నాయకత్వంపై రకరకాల ఒత్తిళ్లు ఉండటం, అనేక ప్రాంతాల్లో నామినేషన్ల ఘట్టం నుంచి ప్రచారం దాకా అనుకున్న స్థాయిలో సహకారం



లభించకపోవడం వల్ల ఈ పుర ఎన్నికల్లో వైసీపీకి ప్రతికూల ఫలితాలు వస్తాయనే అంచనాలు వెలువడుతున్నాయి. అయితే, రాయలసీమలోని కొన్ని కంచుకోటలు, కడప, పులివెందుల, ఉమ్మడి ఉమ్మడి జిల్లాలలోని సొంత సీట్లతో పాటు పట్టణాల్లోని పేద వర్గాల ఓటు బ్యాంక్ తమను గట్టెక్కిస్తుందని వైఎస్సార్సీపీ ఆశాభావంతో ఉంది. కనీస స్థాయిలో స్థానాలు సాధించినా సరే, పార్టీ ఇమేజ్ నిలబడుతుందని అధిష్ఠానం ధీమాగా ఉంటే.. పరాజయం ఎదురైతే కేడర్ మానసిక స్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంది.ఈ పురపాలక ఫలితాలు కేవలం మున్సిపాలిటీలు లేదా కార్పొరేషన్ల అధికార పీఠాలకే పరిమితం కాకుండా, ఇరు పార్టీల శ్రేణుల మానసిక దృక్పథం పై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల పరాజయం తర్వాత కోలుకోవడానికి ప్రయత్నిస్తున్న వైసీపీకి ఈ ఫలితాలు ఒక పరీక్ష లాంటివి. ఒకవేళ ఊహించని విధంగా వైసీపీ ఓ మాదిరి ఫలితాలను సాధించగలిగితే.. "పార్టీకి ఇంకా క్షేత్రస్థాయిలో పట్టు ఉంది, ప్రజాదరణ తగ్గలేదు అనే సందేశం ప్రజల్లోకి వెళ్లి, నాయకుల్లో సరికొత్త ఉత్సాహం నిండుతుంది. క్లిష్ట సమయం నుంచి కోలుకోవడానికి ఆ పార్టీకి ఇవి సంజీవనిలా ఉపయోగపడతాయి.మరోవైపు, అధికారంలోకి వచ్చాక సాధిస్తున్న ఈ విజయాల ఊపును కొనసాగించాలని ఎన్డీయే కూటమి ఉవ్విళ్లూరుతోంది. పట్టణ ప్రాంత ఓటర్లు ఎప్పుడూ అభివృద్ధి, మౌలిక సదుపాయాల వైపే మొగ్గు చూపుతారని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలు తమకే విజయాన్ని అందిస్తాయని కూటమి నేతలు చెప్తున్నారు. నవంబర్ 3న వెలువడబోయే ఓట్ల లెక్కింపు ఫలితాలు వైఎస్సార్సీపీ భవిష్యత్ కార్యాచరణకు అత్యంత ప్రాధాన్యమైన దిక్సూచిగా మారనున్నాయి. ఈ ఫలితాలు వైసీపీని మళ్లీ పుంజుకునేలా ఉత్సాహపరుస్తాయా లేక అధికార కూటమికి తిరుగులేని ఆధిక్యాన్ని ఇచ్చి ప్రతిపక్షాన్ని మరింత ఇరకాటంలో పడేస్తాయా అనేది మరో రోజులో స్పష్టం కానుంది.

బాల ఉన్మాదులను.. దారిలో పెట్టేది ఎవరు?

అనంతపురం : పాఠశాల అంటే.. చదువులకు చిరునామా.. పిల్లల మాటలు.. ఆటలు.. పాటలు వంటి వాటితో విలసిల్లే పవిత్రమైన ప్రాంతం. అటువంటి పాఠశాలలు దారుణాలకు కేంద్రమవుతున్నాయి. విద్యార్థులు చదువుకోవాల్సిన చోట నెత్తుటి మరకలు కనిపిస్తున్నాయి. అమాయకమైన పిల్లలపై తోటి విద్యార్థులు దారుణమైన దాడులకు దిగుతుండడం కలవరపాటుకు గురిచేస్తోంది. హర్యాన రాష్ట్రంలో పంచకుల ప్రాంతంలో తాజాగా జరిగిన ఘటన మన విద్యా వ్యవస్థలో ఉన్న లోపాన్ని.. పిల్లల ఆలోచన తీరును ఎత్తిచూపుతోంది. హర్యానా రాష్ట్రంలోని పంచకుల ప్రాంతంలో సెక్టార్ 20 లో సంస్కృతి మోడల్ స్కూల్ ఉంది. ఈ పాఠశాలలో జరిగిన సంఘటన(గ్రాఫ్)తికి గురిచేస్తుంది. ఇక్కడ కేజీ చదువుతున్న ఒక చిన్నారిపై.. ఇదే పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న ఒక బాలుడు ఇటుకరాలతో దారుణంగా దాడి చేశాడు. బాలుడు చేసిన దాడుల వల్ల ఆ పాప స్పృహ కోల్పోయింది. ఆ పాపను ప్రస్తుతం ఒక ఆసుపత్రికి తరలించారు. అతడు చేసిన దాటికి సంబంధించిన దృశ్యాలు సిసి కెమెరాల ద్వారా బయటికి రావడంతో.. వాస్తవం ఏంటనేది తేలింది.ఇక రాప్తాడులో పదవ తరగతి చదివే విద్యార్థిని మీద.. ఒక యువకుడు తరగతి గదిలో అందరూ చూస్తుండగానే రంపం తో దాడి చేశాడు. ఈ దాడిలో ఆ బాలిక చెయ్యి తెగిపోయింది. ముఖం మీద తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆ బాలిక పరిస్థితి విషమంగా ఉంది. ప్రేమకు నిరాకరించడం వ ల్లే అతడు ఈ స్థాయిలో దారికి పాల్పడినట్లు తెలుస్తోంది.ఇక నల్గొండ జిల్లాలో స్కూల్ ప్రిన్సిపాల్ ను అదే పాఠశాలలో చదివే విద్యార్థులు అత్యంత దారుణంగా చంపేశారు. ఆమె దగ్గర ఉన్న డబ్బులను దొంగిలించారు. ఈ ఘటన తెలంగాణ రాష్ట్రంలో సంచలనం కలిగించింది.వాస్తవానికి చిన్న పిల్లలు ఇలా మారిపోవడానికి కారణాలు అనేకం ఉన్నాయి అంటున్నారు సైకాలజిస్టులు. ఈ విపరీత ధోరణికి అడ్డుగడ్డ వేయాలంటే పోలీసు కేసులు మాత్రమే సరిపోవని చెబుతున్నారు. తల్లిదండ్రులు.. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ఉమ్మడిగా బాధ్యత తీసుకోవాలని చెబుతున్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ప్రతిరోజు సమయం కేటాయించాలని.. వారితో మాట్లాడాలని.. వారి మాట తీరును పరిశీలించాలని.. పాఠశాలలో వారికి ఎదురైనా అనుభవాలు.. స్నేహితుల గురించి తెలుసుకోవాలని సూచిస్తున్నారు. పిల్లలకు మొబైల్ ఫోన్ ఇచ్చేటప్పుడు.. వారు చూస్తున్న కంటెంట్.. ఆడుతున్న



గేమ్ లపై నిరంతరం పర్యవేక్షించాలని చెబుతున్నారు. హింసాత్మకమైన ఆటలకు దూరంగా ఉండే విధంగా చేయాలని. ఇంట్లో ఏమాత్రం గొడవలు లేకుండా ప్రశాంతమైన వాతావరణం అందించాలని.. కోపాన్ని కాకుండా.. ప్రేమతో వారిని దగ్గర తీసుకోవాలని చెబుతున్నారు.. పాఠశాలల్లో కూడా సైకాలజిస్టులను నియమించుకోవాలని.. వారితో ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ అందించాలని మనస్తత్వ నిపుణులు చెబుతున్నారు. మార్కులు.. ర్యాంకులు కాకుండా.. మానవీయకోణం.. ఇతరులను గౌరవించడం.. తోటి వారి మీద దయ కలిగి ఉండే వాటి లక్షణాలను పెంపొందించాలని సూచిస్తున్నారు.

హేమంత్ ఎన్ కౌంటర్

అనంతపురం జిల్లా రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివే బాలిక మీద హేమంత్ అనే దుర్మార్గుడు తరగతి గదిలో చెట్లు కోసే రంపం తో దాడి చేశాడు. ఈ ఘటనలో ఆ బాలిక తీవ్రంగా గాయపడింది. అతడు రంపంతో కోయడంతో ఒక చేయి విరిగింది. ముఖం మీద.. అనేక ప్రాంతాలలో తీవ్రంగా గాయాలయ్యాయి. రక్త స్రావం కూడా అధికంగా జరిగింది.మొదట్లో స్థానికంగా చికిత్స అందించినప్పటికీ.. అత్యవసర వైద్యం అందించాల్సి రావడంతో ఆ బాలికను బెంగళూరు తరలించారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి మణి పాల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు దాదాపు 12 గంటల పాటు శ్రమించి ఆమెకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులతో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏప్పటికప్పుడు మాట్లాడారు. బాలికకు అందుతున్న వైద్యం గురించి సంప్రదింపులు జరిపారు. ఆదివారం మధ్యాహ్నం బాధిత బాలికను నారా లోకేష్ పరామర్శించారు. బాధిత బాలిక కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ దారుణానికి పాల్పడిన హేమంత్ శనివారమే పోలీసులకు చిక్కాడని వార్తలు వచ్చాయి. అయితే ఆదివారం సాయంత్రం దాటిన తర్వాత ఆ దుర్మార్గుడికి సంబంధించిన వార్తలు మీడియాలో విస్తృతంగా సర్కులేట్ అయ్యాయి. హేమంత్ ఆత్మకూరు అటవీ ప్రాంతంలో ఉన్నాడని.. పోలీసులు అతడిని పట్టుకునే క్రమంలో ఎదురు తిరిగాడని.. ఈ నేపథ్యంలో పోలీసులు అతని మీద కాల్పులు జరిపారని తెలుస్తోంది. దాదాపు 6 రౌండ్ల పాటు అతని మీద కాల్పులు జరిపారని సమాచారం. పోలీసుల కాల్పుల వల్ల హేమంత్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆసుపత్రికి తరలించారని ప్రచారం జరుగుతోంది.ఈ ఘటన జరిగిన తర్వాత హేమంత్ ను ఎన్కౌంటర్ చేయాలని ప్రజల నుంచి డిమాండ్లు వ్యక్తం అయ్యాయి. నిన్న ఘటన జరిగిన దగ్గర నుంచి ఇవాల్టి వరకు కూడా సోషల్ మీడియాలో ఇదే చర్చ నడుస్తోంది. అటువంటి వ్యక్తులకు బతికే అవకాశం లేదని.. సమాజంలో మృగాల కంటే హీనంగా వ్యవహరిస్తున్న హేమంత్ లాంటి వ్యక్తులు బతకకూడదని.. సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేశారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఫోకస్ మొత్తం ఆ బాలికను ప్రాణాపాయం నుంచి బయటికి తీసుకొచ్చే దానిమీద మాత్రమే ఉంది. అయితే పోలీసు వ్యవస్థ హేమంత్ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చిందని తెలుస్తోంది.

చిన్నారికి సర్జరీ.. విద్యార్థులకు కౌన్సెలింగ్

మరోవైపు, ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన తోటి విద్యార్థుల్లో మానసిక ధైర్యం నింపేందుకు లోకేశ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందుకోసం 20 మంది కౌన్సెలర్లతో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం, ఘటన జరిగిన పదో తరగతి 'ఏ' సెక్షన్లోని 32 మంది విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారితో, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతోంది. అదేవిధంగా 8, 9, 10 తరగతులకు చెందిన ఇతర విద్యార్థినులకు కూడా కౌన్సెలింగ్ అందించనున్నారు.ఈ చర్యల ద్వారా విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి, తిరిగి ఆత్మవిశ్వాసంతో పాఠశాలకు హాజరయ్యేలా చూడటమే లక్ష్యమని విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా చదువుపై దృష్టి సారించేలా అవసరమైన సహాయాన్ని కొనసాగించనున్నట్లు స్పష్టం చేశారు.

ఏపీ పుర పోరు: ముగిసిన రీపోలింగ్..

-మొదటిపేజీ తరువాయి

పోలింగ్ సందర్భంగా బూత్ కబ్జా, రిగ్గింగ్ వంటి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ 13 కేంద్రాల్లో రీపోలింగ్కు ఆదేశించిన విషయం తెలిసిందే. దీని ప్రకారం, అనంతపురం, తిరుపతి, వైఎస్సార్ కడప, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని ఏడు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఉన్న 12 వార్డులలో ఈ రీపోలింగ్ జరిగింది. సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. క్యూలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించడంతో పోలింగ్ ప్రశాంతంగా పూర్తయింది. ముఖ్యంగా వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, జమ్మలమడుగు, పల్నాడు జిల్లాలోని మాచర్ల వంటి కీలక ప్రాంతాల్లో రీపోలింగ్ జరగడం గమనార్హం.

కౌంటింగ్కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

రీపోలింగ్ ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు ఫలితాలపై నిలిచింది. మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 13 నగరపాలక సంస్థల కోసం 22, మిగిలిన మున్సిపాలిటీలు, నగర పంచాయతీల కోసం 116 కలిపి మొత్తం 138 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో 556 కౌంటింగ్ హాళ్లు, 6,831 టేబుళ్లు సిద్ధం చేశారు. ప్రతి టేబుల్కు ఒక సూపర్వైజర్, ఇద్దరు సహాయకులతో పాటు భారీగా సిబ్బందిని నియమించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి, ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లను లెక్కిస్తారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీటీవీ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. గుర్తింపు కార్డులు ఉన్న ఏజెంట్లను మాత్రమే లోపలికి అనుమతించనున్నారు.

కూటమి, వైసీపీకి ప్రతిష్ఠాత్మకం

రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న స్థానిక ఎన్నికలు కావడంతో ఈ పుర ఫలితాలు అధికార, విపక్షాలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారాయి. 92 పట్టణ స్థానిక సంస్థలకు జరిగిన ఈ ఎన్నికల్లో నవంబర్ 1న సుమారు 60.96% పోలింగ్ నమోదైంది. 13 మేయర్, 70 మున్సిపల్ ఛైర్పర్సన్ పదవులతో పాటు, కార్పొరేషన్లలో 804 డివిజన్లు, మున్సిపాలిటీలలో 2,382 వార్డుల భవిష్యత్తు రేపటి కౌంటింగ్తో తేలనుంది. ఈ ఫలితాలు రాష్ట్ర రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఏపీ రెండు రకాల వైపరీత్యాలతో సతమతమవుతోంది

-మొదటిపేజీ తరువాయి

వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ), ఆధునిక టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించుకోవడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను వెంటనే కేంద్రానికి పంపించాం" అని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటోందని, ఒకవైపు రాయలసీమలో ఎల్ నినో వంటి తీవ్ర కరవు పరిస్థితులు నెలకొంటే, మరోవైపు కోస్తా ప్రాంతం వరుస తుపానులతో అతలాకుతలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్నబ్ తుపాను మిగిల్చిన నష్టం నుంచి కోలుకోకముందే 'మురసు' రూపంలో మరో తుపాను ముప్పు పొంచి ఉందని గుర్తుచేశారు. తుపాను ప్రభావంతో వ్యవసాయ, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం వివరించారు. ముఖ్యంగా కొబ్బరి, అరటి తోటలు పూర్తిగా నేలమట్టమయ్యాయని తెలిపారు. కరవును తట్టుకునేందుకు రాయలసీమ రైతులను ఉద్యాన పంటల వైపు ప్రోత్సహిస్తుంటే, ఇప్పుడు ఆ పంటలు కూడా తుపానుల బారిన పడటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆక్వా కల్చర్ రంగానికి కూడా భారీ నష్టం వాటిల్లిందని, మత్స్యకారుల పడవలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. విద్యుత్, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. గతంలో హుద్ హుద్, తిత్లీ, మొంథా వంటి తుపానులు కూడా రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశాయని ప్రస్తావించారు. ప్రస్తుతం 7 వేల మంది సిబ్బందితో విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని, సహాయక చర్యలను ఆర్టీజీఎస్ ద్వారానే పర్యవేక్షిస్తున్నామని సీఎం వివరించారు. కేంద్ర బృందం త్వరితగతిన తమ సిఫార్సులను కేంద్రానికి అందించి, రాష్ట్రానికి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. కేంద్రం అందించే సత్వర సాయం, ఈ కష్టకాలంలో రాష్ట్రానికి ఎంతో ఊరటనిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రతి మండలంలో కూటమి జెండాలు రెపరెపలాడాలి

-మొదటిపేజీ తరువాయి

అందించామని గుర్తుచేశారు. ప్రజల ఆశలు నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తున్నామని, ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. కూటమి స్ఫూర్తితో అందరూ ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికలపై తాను, పవన్ కల్యాణ్, మాధవ్ నిరంతరం చర్చించుకుంటున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మాత్రం పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. కూటమి ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరగడంపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, పులివెందులలో హింస సృష్టించేందుకు కొందరు ప్రయత్నించినా కూటమి నేతలు సంయమనం పాటించారని అభినందించారు. త్వరలో జరగనున్న కౌంటింగ్ ప్రక్రియలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఒకవైపు ఎన్నికల హడావుడి ఉన్నప్పటికీ, మరోవైపు 'అర్నబ్', 'మురసు' తుపానుల సహాయక చర్యలను సమర్థంగా చేపడుతున్నామని, విరిగిన స్తంభాలను పునరుద్ధరించి విద్యుత్ సరఫరాను గాడిలో పెట్టామని చంద్రబాబు వివరించారు. ఏపీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నవంబరు 5న జరగనుండగా, నవంబరు 7న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

1300 కే ఏపీలో ధరణి రైస్

రాజమండ్రి : దేశవ్యాప్తంగా ఎల్నినో ప్రభావంతో బహిరంగ మార్కెట్లో బియ్యంతోపాటు నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. గతంలో ఎప్పుడూలేని విధంగా పలు రకాలకు చెందిన బియ్యం కిలో రూ. 80 నుంచి రూ.100కు చేరింది. దీంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో ఏపీ ప్రభుత్వం వారికి శుభవార్త చెప్పింది.భారీగా పెరుగుతున్న బియ్యం, నిత్యావసర వస్తువుల ధరల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాలకు ఊరట కలిగించేలా రాయితీపై పలు రకాల వస్తువులను అందిస్తోంది. ఫైన్ రకం బియ్యంతోపాటు.. ఉల్లిపాయతోపాటు ఇతర కూరగాయలను రాయితీపై అందిస్తోంది. అయితే, ఏపీ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పేదలకు ఊరటనిచ్చే విధంగా రూ. 1300లకే ధరణి బ్రాండ్ 26కిలోల సన్నబియ్యం బస్తాను అందుబాటులోకి తీసుకొచ్చింది.రాష్ట్ర వ్యాప్తంగా పథకం అమలులో తిరుపతి జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. జిల్లాలోని రెండు ప్రధాన రైస్ మిల్లుల నుంచి తిరుపతి జిల్లాతోపాటు చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, పుట్టపర్తి, వైఎస్ఆర్ కడప, కర్నూలు, నంద్యాల మొత్తం ఎనిమిది జిల్లాలకు ధరణి బియ్యం బస్తాలను సరఫరా చేస్తున్నారు. ప్రతీరోజూ వేలాది క్వింటాళ్ల బియ్యం రైతుబజార్లు, పంపిణీ కేంద్రాలకు రవాణా అవుతోంది. తక్కువ ధరకు అందిస్తున్న 26కిలోల ధరణి బ్రాండ్ సన్న బియ్యం బస్తాలను అర్హులైన ప్రతీఒక్కరికీ పంపిణీ చేయాలనే లక్ష్యంతో ఆధార్ కార్డుతో అనుసంధానం చేశారు. బస్తాను పొందే వినియోగదారుని పేరు, ఆధార్, ఫోన్ నెంబర్లను నమోదు చేస్తున్నారు.పాస్తా ఎంచుకోండిఇదిలాఉంటే.. ఈ ధరణి బ్రాండ్ బియ్యాన్ని రైతు బజార్లలో మాత్రమే కాకుండా మొబైల్ వాహనాల ద్వారా మున్సిపాలిటీలు, మండల కేంద్రాలకు కూడా విక్రయాలను విస్తరించాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ.49, రూ.50కు విక్రయించాలని అన్నారు. మిగిలిన బియ్యం ధరలపైనా నియంత్రణ ఉండేలా చూడాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. మరోవైపు బియ్యం ధరలు అదుపులో ఉండేలా మిల్లర్లు, హోల్సేల్ వ్యాపారులతో అధికారులు చర్చిస్తున్నారు. కొన్నిరకాల బియ్యం ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే పనిలో ఉన్నారు.

ప్రమాద బాధిత టీడీపీ నాయకుడు చొల్లంగి శ్రీనివాస్ వైద్య ఖర్చుల నిమిత్తం ఈదర చిన్నబాబు రూ.15 వేల ఆర్థిక సాయం.



ఆలమూరు నవంబర్ 2(ప్రజాజ్యోతి):ఆపదలో ఉన్న పార్టీ నాయకులకు అండగా నిలుస్తూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పెనికేరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర సంస్థల అధినేత ఈదర చిన్నబాబు తన సేవాభావాన్ని చాటుకున్నారు.ప్రమాదవశాత్తు గాయపడి కాలుకు శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ నాయకుడు చొల్లంగి శ్రీనివాస్‌ను ఈదర చిన్నబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం శ్రీనివాస్‌కు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనుకోని ప్రమాదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో బాధితుడికి ఆర్థిక చేయూత అందించి అండగా నిలిచారు.కష్టకాలంలో ఉన్నవారిని ఆదుకోవడం, అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించడం ద్వారా ఈదర చిన్నబాబు మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్నారని స్థానికులు అభినందించారు. ఆయన అందించిన ఆర్థిక సహాయంపై టీడీపీ శ్రేణులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య భద్రత



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 2 (ప్రజాజ్యోతి) పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య పేర్కొన్నారు. బద్వేల్ మండలంలోని అనంతరాజుపురం గ్రామంలో సోమవారం వైద్య సిబ్బంది ఇంటింటా జ్వరాలు, దోమల లార్వా నివారణపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. మంచి ఆహారపు అలవాట్లు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా అనేక రోగాలకు దూరంగా ఉండవచ్చని సూచించారు. “అత్యవసర వైద్య సేవల కోసం 108, 104 సేవలను వినియోగించుకోవాలని, ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భధారణ నుంచి ప్రసవం వరకు ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం జరిగితే అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మూడు విడతల్లో ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సి హెచ్ ఓ శిరీష, వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణ, ఈశ్వరమ్మ, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయిగూడెం శివాలయంలో ఘనంగా అన్నప్రసాద వితరణ

సోమవారం సందర్భంగా భక్తులకు అన్నప్రసాద సేవ

సేవాభావంతో ముందుకొచ్చిన పాల్వంచ వాసులు కుసుమరాజు సత్యనారాయణ --లక్ష్మి దంపతులు



ఎటపాక, నవంబర్ 02 (ప్రజాజ్యోతి): పవిత్ర సోమవారం సందర్భంగా ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శ్రీ శివాలయం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు గొట్టుపుల్ల కృష్ణమాచార్యులు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాల్వంచకు చెందిన కుసుమరాజు సత్యనారాయణ--లక్ష్మి దంపతులు అన్నప్రసాద వితరణకు సహకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులు, దాతల సహకారంతో ప్రతి సోమవారం ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆధ్యాత్మిక సేవాభావంతో ముందుకొచ్చి భక్తులకు సేవలందించిన కుసుమరాజు సత్యనారాయణ--లక్ష్మి దంపతులను కమిటీ సభ్యులు, భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావుతో పాటు స్థానిక గ్రామస్తులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సోమవారం కావడంతో ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

కూనవరం--2లో సీపీఎం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార హోరు!







ఎంపీటీసీ అభ్యర్థి మడకం నాగమణి, జడ్పీటీసీ అభ్యర్థి గుజ్జా బాబు విజయమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

కూనవరం: నవంబర్ 2, (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు) కూనవరం మండలంలోని కూనవరం--2 ఎంపీటీసీ పరిధిలో సీపీఎం, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూనవరం--2 ఎంపీటీసీ అభ్యర్థి మడకం నాగమణికి సీపీఎం ఎన్నికల గుర్తు సుత్తి--కొడవలి--నక్షత్రంపై, జడ్పీటీసీ అభ్యర్థి గుజ్జా బాబుకు వైఎస్సార్‌సీపీ ఎన్నికల గుర్తు ఫ్యాన్‌పై ఓటు వేసి గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలు, ప్రజా హక్కుల పరిరక్షణే ప్రధాన అంశాలుగా ప్రజలతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మెన సునీత, కుంపట్ల భరతమూర్తి, సీపీఎం మండల కమిటీ నాయకులు కొమరం పెంటయ్య, తాలూరి శ్రీనివాసరావుతో పాటు ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ అభ్యర్థులకు మద్దతు కూడగట్టారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు ఆర్యవైశ్య సంఘం ఘన సత్కారం



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 02 (ప్రజా జ్యోతి) బద్వేల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ సోమేసుల డాక్టర్ దివ్య తేజ, సీమాంక్ ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ క్రాంతి కుమార్‌లను సోమవారం కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ సివి నాగేశ్వరరావు,గౌరవ అధ్యక్షులు కే.వి సుబ్బారావు, తో పాటు పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించి పూలబుకేలు అందజేసి అభినందనలు తెలిపారు. ?ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... బద్వేల్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ దివ్య తేజ పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఆర్యవైశ్య వ్యాపారస్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, వ్యాపార అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు. అలాగే పట్టణంలో మురుగు నీటి డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతుల సమస్యలను తీర్చడంతో పాటు ప్రత్యేక పార్కుల ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. డాక్టర్ దివ్య తేజ క్రాంతి కుమారులు బద్వేలు పట్టణంలో అనేక సంవత్సరాలుగా డాక్టర్ గా సేవలు అందిస్తూ ప్రజలలో మంచి గుర్తింపు పొందారన్నారు, వారి సేవలకు గుర్తింపుగా మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమని వారికీ పలువురు ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, మహిళా మండలి గౌరవ సలహాదారులు వల్లంకొండు ధనలక్ష్మి,జిల్లా సెక్రటరీ సి.వి. నాగేశ్వరరావు,గౌరవ అధ్యక్షులు కె.వి. సుబ్బారావు,గౌరవ సలహాదారులు తులసి వెంకట శివనారాయణ, తుమ్మలపెంట సురేష్ బాబు, పబ్లిక్ రిలేషన్ కమిటీ వైస్ చైర్మన్ యాదాళ్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కొలిశెట్టి నాగరాజు,వైభవ్ ప్రసాద్ పాల్గొన్నారు.అలాగే జిల్లా వాణిజ్య విభాగం వైస్ చైర్మన్లు దొంతంశెట్టి జయకుమార్, కొలిశెట్టి వెంకటసుబ్బయ్య, యువజన సంఘం స్టేట్ సెక్రెటరీ గాజులపల్లె లక్ష్మీనరసింహ, జిల్లా ట్రెజరర్ పైడిమర్రి సురేష్ బాబు, జాయింట్ సెక్రెటరీలు జొన్నలగడ్డ సుధాకర్, సముద్రాల పుల్లయ్య, జాయింట్ ట్రెజరర్లు మల్లెముల నారాయణ, వల్లంకొండు సత్యనారాయణ, బచ్చు నాగేశ్వరరావు, విశ్వనాధుల శ్రీరాములు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొలిశెట్టి సుబ్బారావు, పత్తి రవికుమార్ తదితరులు, పాల్గొన్నారు.

జరిమానా కాదు... రక్షణే ముఖ్యం!

ఎటపాక పోలీసుల వినూత్న ఆలోచన

చెక్‌పోస్ట్ వద్దే హెల్మెట్ల విక్రయ స్టాల్

హెల్మెట్ కొని పెట్టుకున్నాకే ప్రయాణానికి అనుమతి

వాహనదారులకు ఎస్సై జి. అప్పలరాజు దిశానిర్దేశం

ఎటపాక, నవంబర్ 02 (ప్రజాజ్యోతి): రోడ్డు భద్రతా నిబంధనల అమలులో ఎటపాక పోలీసులు సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. సాధారణంగా నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చలాన్లు వేసి జరిమానాలు వసూలు చేసే విధానానికి భిన్నంగా, మానవతా దృక్పథంతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. మండల పరిధిలోని నెల్లిపాక ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద సోమవారం ఎటపాక పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్దే ప్రత్యేకంగా హెల్మెట్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారిని ఆపి, వారికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని వారిపై ఎలాంటి జరిమానాలు విధించకుండా, అక్కడికక్కడే నాణ్యమైన హెల్మెట్లను కొనుగోలు చేసేలా ప్రోత్సహించారు. అనంతరం వారు హెల్మెట్ ధరించిన తర్వాతే గమ్యస్థానాలకు పంపించారు. ఈ సందర్భంగా ఎస్సై జి. అప్పలరాజు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి ప్రాణం ఎంతో విలువైనదని, చలానాల భయంతో కాకుండా ప్రాణ రక్షణ కోసమే హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలు నిలపడంలో హెల్మెట్ రక్షణ కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. కేవలం పోలీసుల తనిఖీల కోసమో, జరిమానాలు తప్పించుకోవడానికో కాకుండా స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, కుటుంబ సభ్యుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆలమూరులో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 181 మంది పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ

ఆలమూరు, నవంబర్ 2 (ప్రజాజ్యోతి):ఆలమూరు మండలంలో ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన ఆలమూరులోని డాక్టర్ బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో 181 మంది పోలింగ్ అధికారులు (పీఓలు), సహాయ పోలింగ్ అధికారులు (ఏపీఓలకు) రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీ ప్రత్యూష, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఎంపీడీవో ఎ. రాజు ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలింగ్ విధుల నిర్వహణ, బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ ప్రక్రియ, ఎన్నికల నియమ నిబంధనలు, పోలింగ్ కేంద్రాల్లో పాటించాల్సిన విధివిధానాలు, ఎన్నికల సామగ్రి వినియోగం, పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు సిబ్బందికి వివరించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించాలని సూచించారు.ఆలమూరు మండల పరిధిలో మొత్తం 77 పోలింగ్ కేంద్రాలను 51 లొకేషన్లలో ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 4వ తేదీన ఆలమూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు పోలింగ్ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. తమకు కేటాయించిన విధులను ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల విధులకు కేటాయించిన పీఓలు, ఏపీఓలు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



మాకున్న బలం మీరే...



చీకటి పోవాలంటే సూర్యుడు రావాలి...

ఫ్యాన్ గుర్తుకుఓటు వేయండి...

బంధం విజయలక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపించండి.

వై.కా.పా.మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు...

వరరామచంద్రాపురం, నవంబర్ 2 (ప్రజాజ్యోతి ప్రతినిధి) మాకున్న బలం మీరే, చీకటి పోవాలంటే సూర్యుడు రావాలి, మన సమస్యలు పోవాలంటే జడ్పీ. టి.సి, అభ్యర్థి బంధం విజయలక్ష్మి, గెలవాలి. గత ప్రభుత్వంలో రైతులకు రైతు కూలీలకు వై.ఎస్. ఆర్, కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, అభివృద్ధి ని మీరందరూ కళ్లార చూశారని, జగనన్నను దీవించండి, జడ్పీ. టి. సి, అభ్యర్థిగా బందం విజయలక్ష్మి, కి ఫ్యాన్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటువేసి గెలిపించండని వై.ఎస్. ఆర్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, పిలుపు నిచ్చారు. సోమవారం రైతులను రైతు కూలీలను, కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాది రెడ్డి సత్తి బాబు, మాట్లాడుతూ వరరామచంద్రాపురం, మండల వైస్సార్సీపీ జడ్పి.



టి.సి,అభ్యర్థి బంధం విజయలక్ష్మి రేఖపల్లి ఎం.పీ. టీ.సీ, అభ్యర్థిగా సోడి దినేష్, ఫ్యాన్ గుర్తుకే మీఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. అద్భుతమైన ఫలితాలు వస్తాయని, కన్ఫ్యూజ్ లేకుండా భారీ విజయాన్ని నమోదు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండలంలో రైతులను, రైతు కూలీలను, కలిసిగత ప్రభుత్వ హయాంలో జగనన్న రైతులకు రైతు కూలీలకు మహిళలకు చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులను రైతు కూలీలను మహిళలను దగా చేసిందని, ఈ దగా ప్రభుత్వాన్ని గద్దెదించాలంటే రానున్న జడ్పి. టి.సి,ఎం.పి. టి.సి, ఎన్నికలలో వి.ఆర్. పురం, మండలం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బల పరుస్తున్న జడ్పి. టి.సి, ఎం.పి. టి.సి, అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. సోమవారం నాడు పొగాకు చేలల్లో, వరి పొలాల్లో, మిరప తోటల్లో, పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఈ నెల5 వ తారీఖు జరిగే జడ్పి.టి.సి, ఎం. పి.టి. సి, ఎన్నికల్లో వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేచి



గెలిపించాలని పొలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నా మని, తెలిపారు. మీ కోసం నేను పని చేస్తే నన్ను ఆశీర్వదించా లని కూలీలను, బంధం విజయలక్ష్మి, ఓట్లు అడిగారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి బలపరిచిన జడ్పి.టి.సి అభ్యర్థి బంధం విజయలక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ (బాలు)మామిడి బాలాజీ,మండల ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతా రావు, మడకం కన్నారావు, మోసం సంజీవ రావు, అమరవరపు సత్తిరాజు, ముత్యాల జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

లంపకలోవలో 62 మందికి ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ చేసిన గొంతిన సురేష్

--స్వర్గీయ గంటా సత్యనారాయణ 7వ వర్ధంతి సందర్భంగా

ఈ నెల 26 న ఉచిత కంటి వైద్య శిబిరం



కాకినాడ జిల్లా నవంబర్ 03(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ప్రత్తిపాడు మండలం లంపకలోవలో స్వర్గీయ గంటా సత్యనారాయణ 7వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 26న నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి లోపాలను గుర్తించిన 62 మందికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు. గంటా సత్యనారాయణ కుటుంబ సభ్యుల సహకారంతో లంపకలోవ సొసైటీ మాజీ అధ్యక్షుడు గొంతిన సురేష్ లబ్ధిదారులకు కళ్లజోళ్లను అందజేశారు. కాకినాడ అంజు కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన శిబిరంలో కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించేందుకు కూడా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

మాయమైన సమాధులు ఐ టీ డి ఎ పి ఓ కు పిర్యాదు



చింతూరు నవంబర్ 2 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజుపూసం చింతూరు మండలం లోని ఎర్రం పేట గ్రామం లో ప్రభుత్వఆస్పత్రి వెనుక ఇరవై ఏళ్ళ క్రితం ఖననం చేసిన సమాధులు మాయమై పోయాయాయని, తొలగించిన ఆనవాళ్లు కూడా లేవని, తొలగించిన వారు ఎంతటి వా రై నా చర్యతీసుకోవాలని సోమవారం చింతూరు ఐటి డి ఎ పి ఓ కు వాడే రాంబాబు, హరవింద్ బాబు అనే వ్యక్తులు పిర్యాదు చేసారు.

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

- ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కమ్మూరు నాగరాజు



ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు అనంతపురం నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా అనంతపురం రూరల్ జెడ్పీటీసీ మరియు ఎ. నారాయణపురం ఎంపీటీసీ-1 స్థానాల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతుగా టీడీపీ ప్రముఖ నాయకులు కమ్మూరు నాగరాజు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి కమ్మూరు నాగరాజు ఆయా ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలుసుకున్నారు. టీడీపీ అభ్యర్థుల గెలుపు అవశ్యకతను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమం కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ ప్రచారానికి విశేషంగా స్పందిస్తూ అభ్యర్థులకు ఘనస్వాగతం పలికారు.

చింతూరులో పోలీసుల మెరుపు తనిఖీలు!

నిబంధనలు ఉల్లంఘించిన 22 బైకులు, ఒక ఆటో సీజ్

లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరి.. మద్యం తాగి నడిపితే కఠిన చర్యలు: డీఎస్పీ ఉదయ పావని





చింతూరు, నవంబర్ 2 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజుపూసం రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల పక్కా అమలే ధ్యేయంగా చింతూరు పోలీసులు సోమవారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. చింతూరు డీఎస్పీ ఉదయ పావని పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఆకస్మిక తనిఖీల్లో సరైన పత్రాలు లేని, నిబంధనలు పాటించని 22 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక ఆటోను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలన్నింటినీ స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఉదయ పావని మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, బీమా , పొల్యూషన్ పత్రాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని, తాగి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే భారీ జరిమానాలతో పాటు న్యాయపరమైన చర్యలు ఉంటాయని తీవ్రంగా హెచ్చరించారు. రోడ్లపై మితిమీరిన వేగంతో ప్రయాణించడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ స్పీడ్ కంట్రోల్ పాటిస్తూ ప్రయాణించాలని తెలిపారు. తమ ప్రాణాలతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వాహనదారులకు పిలుపునిచ్చారు. ప్రజా భద్రత దృష్ట్యా పట్టణంలో పోలీసుల తనిఖీలు ఇకపై నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో చింతూరు సీఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల నిర్వహణ

చింతూరు నవంబర్ 2 ప్రజాజ్యోతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతూరులో సుస్థిర జీవనశైలి వారోత్సవాలు నవంబర్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించేందుకు కళాశాల ప్రణాళిక రూపొందించినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. మణిమాల తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి వనరుల సంరక్షణ,ఇంధన పొదుపు,నీటి సంరక్షణ,ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ,వ్యర్థాల నిర్వహణ, తదితర అంశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని పరిశుభ్రమైన పచ్చని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి. శేఖర్ మాట్లాడుతూ మంచి సంతోషకరమైన జీవితానికి ఆరోగ్యకర మైన జీవనశైలి చాలా అవసరం అని సమతుల్య ఆహారం క్రమం తప్పని వ్యాయామం అవసరమని తెలియజేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా రోజువారి కార్యక్రమాలను రూపొందించారు. నవంబర్ 1 ఆదివారం ఆరోగ్యకరమైన



జీవనశైలి లో భాగంగా ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించి మొక్కలు నాటి,యోగా కార్యక్రమాలను నిర్వహించారు . నవంబర్ 2 సోమవారం ఇంధన పొదుపు విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, అవసరంలేని విద్యుత్ పరికరాలను ఆపివేయడం, ఇంధన సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు .

ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దూషటి హరిబాబు

గతంలో ఒకసారి వార్డు మెంబర్‌గా విజయం

రెండోసారి కేవలం రెండు ఓట్ల తేడాతో ఓటమి



ప్రజా జ్యోతి నందికొట్కూరు ప్రజలతో మమేకమై, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి దూషటి హరిబాబు ఎన్నికల బరిలో నిలిచారు. రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆయనకు స్థానిక ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతున్న దూషటి హరిబాబు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నాయకులతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూనే, స్థానిక ప్రజలతో నిత్యం మమేకమవుతూ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.గతంలో వార్డు మెంబర్‌గా పోటీ చేసిన ఆయన ఒకసారి ప్రజల మద్దతుతో ఘన విజయం సాధించారు. రెండోసారి కూడా వార్డు మెంబర్‌గా పోటీ చేయగా కేవలం రెండు ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ ప్రజలతో తనకున్న అనుబంధాన్ని కొనసాగిస్తూ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ అనుభవమే ఆయన రాజకీయ ప్రయాణంలో ముఖ్యమైన అంశంగా నిలుస్తోంది. రాజకీయాలతో పాటు తన వృత్తిగా పాల వ్యాపారాన్ని కొనసాగిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. పాల వ్యాపారం

ద్వారా నిత్యం వివిధ వర్గాల ప్రజలను కలుస్తూ వారి సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులను తెలుసుకుంటున్నారు. సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య ఉంటూ తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకున్నారు.గతంలో వార్డు సభ్యుడిగా పనిచేసిన అనుభవం, ప్రజలతో ఉన్న సత్సంబంధాలు, రాజకీయ నాయకులతో పరిచయాలు తనకు ఉపయోగపడతాయని ఆయన భావిస్తున్నారు. ఎంపీటీసీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్న హరిబాబు గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.ఒకసారి విజయం, రెండోసారి కేవలం రెండు ఓట్ల తేడాతో ఓటమి చవిచూసిన హరిబాబు ఇప్పుడు ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో భారీ మెజారిటీయే లక్ష్యం.. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి



కౌతాళం నవంబర్ 02 ప్రజా జ్యోతి ఆదివారం రోజున ఆదివారం మంత్రాలయం నియోజకవర్గం, కౌతాళం మండల పరిధిలోని కౌతాళం, బదినేహాళ్,ఎరిగేరి గ్రామాలకు చెందిన నాయకులు,కార్యకర్తల ముఖ్య సమావేశాన్ని వై.ప్రదీప్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, కార్యకర్తలందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమైన అంశాలు:కార్యకర్తలకు భరోసా "నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి కష్టం లేదా సమస్య వచ్చినా నేను ఎల్లప్పుడూ ముందుంటాను" అని ప్రదీప్ రెడ్డి ధైర్యం చెప్పారు. స్థానిక ఎన్నికలపై దిశా నిర్దేశం ప్రతి గ్రామంలో నాయకులు ఐక్యంగా ఉంటూ పార్టీ విజ యం కోసం శక్తివంచన లేకుండా పనిచేయాలని సూచించారు. సమస్యల పరిష్కారం గ్రామా ల్లో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను తెలుసుకొని,వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో కౌతాళం,బదినేహాళ్ ఎరిగేరి తోవి గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ఇంటింటి ప్రచారం జోరు..

గాజు గ్లాసు, సైకిల్ గుర్తులకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి



కంబదూరు నవంబర్:2(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు: స్థానిక సంస్థల ఎన్ని కల నేపథ్యంలో కంబదూరు మండల కేంద్రంలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి హారిక చంద్రమౌళి ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా సోమవారం కోట వీధితో పాటు మండల కేంద్రంలోని పలు వీధుల్లో మాజీ జడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలిసి జడ్పీటీసీ అభ్యర్థిగా తనకు కేటాయించిన గాజు గ్లాసు గుర్తుపై, ఎంపీటీసీ అభ్యర్థులకు కేటాయించిన సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి, ఓటర్లకు వివరిస్తూ ముందుకు సాగారు.మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి అభ్యర్థులను గెలిపించాలని నాయకులు ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవనకొండను కరువు మండలంగా ప్రకటిస్తాం

- షేక్ సాధికను గెలిపించండి ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేయండి
- మూడో విడతలో కరువు మండలం ప్రకటన ఖాయం మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా
- జెడ్పిటిసి తో పాటు కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను కూడా ఆశీర్వదించండి
- దేవనకొండను రోడ్ షో లో టిడిపి ఆలూరు ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి వెల్లడి
- పి. కోటకొండలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివ ప్రసాద్ ఎన్నికల ప్రచారం



ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి రాఘవేంద్ర. దేవనకొండ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన దేవనకొండ టిడిపి జెడ్పిటిసి అభ్యర్థి డాక్టర్ షేక్ సాధిక ను భారీ మెజారిటీ తో గెలిపించాలని టిడిపి ఆలూరు ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి కోరారు. సోమవారం ఆమె దేవనకొండ పట్టణంలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేవనకొండ క్రాస్ నుంచి బస్టాండ్ మీదుగా పట్టణం లోని అన్ని వీధుల్లో తిరుగుతూ టిడిపి జెడ్పిటిసి అభ్యర్థి డాక్టర్ షేక్ సాధిక తో పాటు కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను కూడా ఆశీర్వదించాలని కోరారు. దేవనకొండ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు అసత్య ప్రచారాలతో ప్రజలకు మంచి చేసే కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు ముఖ్యంగా దేవనకొండను తప్పనిసరిగా కరువు మండలంగా ప్రకటిస్తానని హామీ ఇచ్చారు మొదటి విడతలో నియోజకవర్గంలోని 4 మండలాలను ప్రకటించిన ప్రభుత్వం రెండో విడతలో ఆస్పరి మండలాన్ని ప్రకటించిందని మూడవ విడుదల దేవనకొండ మండలం పేరు తప్పనిసరిగా ఉంటుందని మాటిచ్చారు తమది చేతల ప్రభుత్వం అని వైఎస్ఆర్సిపి లాగా మాటలు చెప్పి ప్రజలను మోసగించే ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు గతంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్సిపి గ్రామీణ ప్రాంతా రోడ్లను పూర్తిగా విస్మరించిందని అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక రోడ్లను మంజూరు చేసి పూర్తి చేసినట్లు తెలిపారు వాస్తవానికి వైఎస్ఆర్ సీపీకి ఓటు వాడికి హక్కు లేదని ఎన్నికల్లో కూటమి నాయకులను గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అనంతరం టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివ ప్రసాద్ మాట్లాడుతూ టిడిపి, కూటమి అభ్యర్థులు గెలిస్తే దేవనకొండను అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత తమదని స్పష్టం చేశారు. ఎంబీబీఎస్ చేసిన ఉన్నత విద్యావంతులు షేక్ సాధికను జెడ్.పి.టి.సి. గా గెలిపించాలని కోరారు. జనసేన ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి వెంకప్ప, టిడిపి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు ఈదుల దేవరబండ సుభాన్ ఆ గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. కలిసిన ప్రతి ఒక్కరినీ అవ్వ తాత.. అమ్మ.. అక్క.. అన్న.. అంటూ ఆప్యాయంగా పలకరించి, మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు పై వేసి తనను జడ్పిటిసిగా గెలిపించాలని చేతులు జోడించి అభ్యర్థించారు. ఎన్నికల్లో తనతో పాటు టిడిపి, కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను కూడా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ టిడిపి, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యాలు కల్పిస్తానని, గ్రామాల్లో దాహం తీర్చేందుకు ప్రతి గ్రామంలో మంచినీటి వసతి కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు, నాయకులు బండి గింజల రంగన్న, ఆకుల వీరేష్ .రామ రావు. కప్పట్రాళ్ల మల్లికార్జున. భాస్కర్. వెంకట స్వామి గౌడ్. మల్లికార్జున.నాయకులు రాజు. మధు సార్. సదా శివ, ఐటీడీపి రామాంజి, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఉద్యోగ,ఉపాధి కల్పన కోసం ముందుకు సాగుదాం

: డి వై ఎఫ్ ఐ



గోపవరం నవంబర్ 2 . ప్రజా జ్యోతి న్యూస్., అమరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యోగ,ఉపాధి కల్పన కోసం ముందుకు సాగుదామని డివై ఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. డివైఎఫ్ఐ46 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బద్వేల్ పట్టణంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న భగత్ సింగ్ విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ జెండాను డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఆవిష్కరణ చేశారు. నాలుగు రోడ్ల దగ్గర ఉన్న డివైఎఫ్ఐ జెండాను డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు చిన్ని హాజర య్యారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... 1980 పంజాబ్ లో ఏర్పాటైన సంఘం నేడు దేశంలోనే ఒక కోటి సభ్యత్వం తో ఉన్న అతి పెద్ద సంఘం డివైఎఫ్ఐ అన్నారు.అందరికీ విద్యా,అందరికీ ఉపాధి లక్ష్యంగా పోరాటాలు నిర్వహిస్తున్నామ ని.ఈ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారని అన్నారు.దేశ ఐక్యత కోసం, మతసామరస్యం కోసం డివైఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. దేశంలో నిరుద్యోగం రోజు రోజుకు పెరిగిపోతున్నది అన్నారు. పాలకులు యువతకు ఇచ్చిన వాగ్దానాలు మరిచారన్నారు. ముఖ్యంగా ప్రైవేటీకరణ పేరుతో చిన్న కుటీర పరిశ్రమలను మూసివేసి లక్షల మంది యువత ఉపాధి కోల్పోయారు హామీల పై ఊసే ఎత్తడం లేదన్నారు.అమరుల త్యాగాల స్ఫూర్తితో విభజన హామీల కోసం,ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం రాబోవు రోజులలో పోరాటాలు సాగిస్తామని అందులో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్ పట్టణ ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు పట్టణ నాయకులు గోవర్ధన్ అనిల్ మా భాష రాజ్ కుమార్ నితిన్ రాజా లోకేష్ రాము రెహమాన్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు. అన్నారు.కేంద్రం రాజ్యాం గం కల్పించిన స్వేచ్ఛ,వాక్ స్వాతంత్ర్యాన్ని, హరిచివేస్తున్నది అన్నారు. అందుకు ఉదాహరణనే డిల్లీ లో జంతర్ మంతర్ వద్ద లక్షలాది యువత ఓట్ చోరీ పై గళం విప్పితే యువత పైన పాశవిక దాడులకు పాల్పడింది అన్నారు. ముఖ్యంగా విభజన హామీలు ఒక్కటి అమలు చేయలేదన్నారు.కడప ఉక్కు, ఏపీ కి హోదా, రాయలసీమకు బుందేల్ఖండ్ తరహా ప్యాకేజీ అన్ని మరిచారని అన్నారు.విభజన హామీలు అమలు అయితే లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు.కానీ పాలక ప్రభుత్వాలు ఇవేవీ పట్టించుకోకుండా విభజన

సైకిల్ గుర్తుతో గెలుపే లక్ష్యంగా ఎంపీటీసీ అభ్యర్థి లోకేష్ ప్రచార జోరు

- రాజకీయ అరంగేట్రంలోనే ప్రజల మన్ననలు పొందుతున్న లోకేష్!
- రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి ప్రజాసేవ దిశగా తొలి అడుగు
- గతంలో పార్టీ విజయానికి విశేష కృషి.. ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి
- పొందూరు వీఆర్ఓ-2 అభ్యర్థిగా ఇంటింటా విస్తృత ప్రచారం
- చిరునవ్వుతో స్వాగతిస్తున్న ప్రజలు
- సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ లోకేష్ ఇంటింటా ప్రచారం



పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం.. ప్రజలతో మమేకమయ్యే మనస్తత్వం.. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే మంచి గుణం.. ఇవన్నీ అనకాపల్లి లోకేష్ (చిన్న)కు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. చిన్న వయసులోనే రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్న ఆయన.. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. పొందూరు వీఆర్ఓ-2 అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి తన రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టారు. గతంలో ఎటువంటి పదవులు లేకపోయినా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేశారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి విశేషంగా శ్రమించారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, నాయకులు, కార్యకర్తలతో సత్సంబంధాలను కొనసాగించారు.రాజకీయాలపై అవగాహనతో పాటు సమాజంలోని సమస్యలపై స్పష్టమైన ఆలోచన కలిగిన లోకేష్.. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి, మండల అభివృద్ధికి మరింత సమర్థవంతంగా కృషి చేయవచ్చనే ఆశయంతో ముందడుగు వేశారు.ఈ నేపథ్యంలో పొందూరు వీఆర్ఓ-2 అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన ఆయన గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నామినేషన్ దాఖలు చేసిన నాటి నుండి నేటి వరకు మండల కేంద్రంలోని ప్రతి వీధిలోనూ, ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ మద్దతు కోరుతున్నారు. వయసులో చిన్నవారైనా ప్రజలతో కలిసిపోయే తత్వం, ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరించే విధానం ఆయన ప్రచారానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రచారానికి వెళ్తున్న లోకేష్‌కు పలుచోట్ల ప్రజలు చిరునవ్వుతో స్వాగతం పలుకుతుండటం ఆయనకు లభిస్తున్న ఆదరణకు నిదర్శనంగా కనిపిస్తోంది.ఒకవైపు పార్టీ కోసం గతంలో చేసిన కృషి.. మరోవైపు ప్రజలకు సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన లోకేష్ ఇప్పుడు తన తొలి ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రజాసేవకు తనకు ఒక అవకాశం కల్పించాలని ప్రతి ఓటరును కోరుతున్నారు. ప్రజల ఆదరణే తనకు కొండంత బలమని ,ప్రతీ ఒక్కరి మద్దతుతో విజయాన్ని అందుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న లోకేష్ కు తన ప్రచారంలో ప్రజల నుండి విశేషమైన మద్దతు లభిస్తుంది.

వర్షాన్ని సైతం లెక్కచేయక వైఎస్సార్సీపీ నాయకుల విస్తృత పర్యటన!

శంఖవరం, గౌరంపేట, జి.కొత్తపల్లిలో ప్రజలతో మమేకం..

ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని పిలుపు



శంఖవరం, నవంబర్ 2 (ప్రజాజ్యోతి న్యూస్): ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు, సీనియర్ నాయకులు పర్వత రాజ బాబుతో కలిసి శంఖవరం మండలంలోని శంఖవరం, గౌరంపేట, జి.కొత్తపల్లి గ్రామాల్లో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులు పట్టుకుని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శంఖవరం మండల ఎంపీపీ అభ్యర్థి గౌతు వాసును, జడ్పీటీసీ అభ్యర్థి ఈగల రవికుమార్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నాయకులు గ్రామాల్లో పర్యటించడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటు హక్కును నిర్లక్ష్యం చేయవద్దు.. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి!

- ఓటు మన రాజ్యాంగ హక్కు.. ప్రజల భవిష్యత్తును నిర్ణయించే శక్తి!
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేయాలి -- గుజ్జుల గౌరీశ్వర నాయుడు విజ్ఞప్తి.



ప్రజా జ్యోతి నందికొట్కూరు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు ఎంతో విశిష్టమైన స్థానం ఉందని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఈ అమూల్యమైన హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చాలామంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకపోవడం ఆలోచించాల్సిన విషయమన్నారు. నందికొట్కూరు పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో కేవలం 80.35 శాతం మాత్రమే పోలింగ్ నమోదవడం, మిగిలిన ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనకపోవడం ప్రజాస్వామ్యంపై మనందరం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ 5వ తేదీన జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలులో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఓటు వేయడం అనేది కేవలం ఎన్నికల రోజున నిర్వహించే కార్యక్రమం మాత్రమే కాదని, మన గ్రామం, మన మండలం, మన జిల్లా భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రతి పౌరుడు నిర్వహించే బాధ్యత అని పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం, వ్యక్తిగత అభిమానాలు, డబ్బు, ఇతర ప్రలోభాలకు అతీతంగా ఓటర్లు తమ విచక్షణతో నిర్ణయం తీసుకోవాలని, ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. ఒక్క ఓటు విలువను తక్కువగా అంచనా వేయవద్దు. మనం ఓటు వేయకపోతే మన తరఫున నిర్ణయం తీసుకునే అవకాశాన్ని మరొకరికి వదిలేసినట్లే. అందుకే ఓటును వృథా చేయకుండా, ఓటు హక్కును గౌరవించి, బాధ్యతాయుత పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరమని, ఓటింగ్ శాతం పెరగడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చైతన్యం మరింత బలపడుతుందని గుజ్జుల గౌరీశ్వర నాయుడు పేర్కొన్నారు.

గ్రామీణ ఓటర్లను కలుస్తూ కోన రఘుపతి ప్రచారం



బాపట్ల నవంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించారు. బాపట్ల మండలంలోని గుడిపూడి, పూండ్ల, మరిపూడి, భర్తిపూడి, గోపాపురం, ఈతేరు, చుండూరుపల్లి గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, అప్పటి పాలనలో ప్రజలకు అందిన ప్రయోజనాలను ప్రస్తావించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమలుపై ప్రజలకు వివరిస్తూ తన విమర్శలను వినిపించారు. గ్రామస్థాయిలో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలను ప్రస్తావిస్తూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోన రఘుపతి అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో ఘనంగా 30వ వార్డు సోషల్ మీడియా వింగ్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు



ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 30వ వార్డు సోషల్ మీడియా వింగ్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య సందడి వాతావరణంలో కొనసాగాయి.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సోషల్ మీడియా వేదికగా పార్టీ కార్యకలాపాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా విభాగం కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు మన్సూర్, 30వ వార్డు బీసీ ప్రెసిడెంట్ రఘు యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల మధ్య ఆత్మీయ వాతావరణంలో వేడుకలు ముగిశాయి.

ప్రజాసేవే లక్ష్యంగా ఎంపీటీసీ బరిలో కేడం నీలవేణి

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, డాక్టర్ దార సుధీర్ ఆశీస్సులతో ఎన్నికల బరిలోకి..



ప్రజా జ్యోతి నందికొట్కూరు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, గ్రామాభివృద్ధికి కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా కేడం నీలవేణి ఎన్నికల బరిలో నిలిచారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లో ముందుకు సాగుతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దార సుధీర్ ఆశీస్సులతో ఎంపీటీసీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్న కేడం నీలవేణి, ప్రజాసేవకే ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం తన లక్ష్యమని ఆమె పేర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, యువత, పేద, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతానని చెబుతున్నారు.ఎంపీటీసీగా అవకాశం కల్పిస్తే పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి ప్రజలకు సేవ చేస్తానని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కేడం నీలవేణి స్పష్టం చేస్తున్నారు.బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వం, డాక్టర్ దార సుధీర్ సహకారం, పార్టీ శ్రేణుల మద్దతుతో ప్రజల ఆశీస్సులు కోరుతూ ఆమె ఎన్నికల బరిలో ముందుకు సాగుతున్నారు.



తుపాను ముప్పు ప్రాంతాల్లో తహసీల్దార్ పర్యటన



బాపట్ల నవంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మురసు తుపాను నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజల భద్రతకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశాల మేరకు బాపట్ల మండలం పూండ్ల గ్రామంలోని ఎస్టీ కాలనీతో పాటు తుపాను పునరావాస కేంద్రాన్ని తహసీల్దార్ షేక్ సలీమా సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, పునరావాస కేంద్రంలో అందుబాటులో ఉండాల్సిన సదుపాయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి భారీ వర్షాలు, వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అధికారులు సూచించిన విధంగా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

ప్రజల మద్దతే ధ్యేయంగా ఎంపీటీసీ అభ్యర్థి జయమ్మ ఎన్నికల ప్రచారం





– ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ ఇంటింటా విస్తృత ప్రచారం
– ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి జెడ్పీటీసీ అభ్యర్థి లోలుగు ధనలక్ష్మీ , ఎంపీటీసీ అభ్యర్థి గా తన్ను గెలిపించాలని అభ్యర్థన
– ప్రచారంలో జయమ్మకు మద్దతుగా వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:పొందూరు మండలం లోలుగు గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన లోలుగు జయమ్మ గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మాజీ ఎంపీటీసీ లోలుగు లక్ష్మీనారాయణ సతీమణిగా రాజకీయ నేపథ్యం ఉన్న జయమ్మ.. ప్రజలతో మమేకమవుతూ తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తున్నారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, వారి సమస్యలు, అభిప్రాయాలను వింటూ ముందుకు సాగుతున్నారు తనను ఎంపీటీసీ అభ్యర్థిగా ,లోలుగు ధనలక్ష్మిని జెడ్పీటీసీ అభ్యర్థిగా ఆదరించి, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.గ్రామ ప్రజలతో కలిసిమెలిసి సాగుతున్న జయమ్మ ప్రచారానికి స్థానికుల నుంచి చిరునవ్వులతో స్వాగతం లభిస్తోంది. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు ఆమె చేస్తున్న ప్రయత్నం ఎన్నికల ప్రచారంలో ప్రత్యేకంగా కనిపిస్తోంది. మరోవైపు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు సైతం ఆమె వెంట నడుస్తూ ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు.

ప్రతి అవ్వతాతల ముఖంలో ఎన్టీఆర్ బరోసాతో చిరునవ్వు.. అక్క బిడ్డ ఖాతాలో తల్లికివందనం పథకంతో ఆనందం...





:–స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య
:–ప్రజల మద్దతుతో గెలిచిన ఎమ్మెల్యే ఇంటికి పరిమితం,ప్రజా సమస్యలు గాలికి...సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు, యువ నాయకులు సతీష్ నాయుడు మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు

కౌతాళం,నవంబర్ 02 ప్రజా జ్యోతి సోమవారం రోజున కౌతాళం మండలం బాపురం–దమ్ములదిన్నె గ్రామ కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి వెంకటరెడ్డిని కౌతాళం మండల కేంద్రం 1,2 మరియు 3 ఎంపీటీసీ ఎస్. లక్ష్మీ(గిరి), స్వామిదాసు, మరియు లింగేష్ ని మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించాలని స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో గ్రామ ఓటరు మహాశయులను హృదయపూర్వకంగా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమములో గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

కృష్ణా జలాలతో దుర్గాన్ని గోదావరిగా మారుస్తా - అమిలినేని హామీ.

చిన్నారుల కష్టం చూసి చలించిన అమిలినేని – 7500 సైకిళ్ళు పంపిణీ.
వేపులపర్తి గ్రామానికి బంపర్ ఆఫర్ 50/- లక్షల సొంత నిధులతో కళ్యాణ మంటపం.
వేపులపర్తిలో హోరెత్తిన కూటమి ప్రచారం –పూలవర్షంతో తేలిపోయిన రోడ్ షో.
జెడ్పీటీసీ శ్రీరాములు ను గెలిపించండి – ఎమ్మెల్యే.





కళ్యాణదుర్గం ప్రతినిధి శివ :–నవంబర్ 2, 2026,(ప్రజా జ్యోతి న్యూస్). బ్రహ్మసముద్రం మండలం వేపలపర్తి గ్రామంలో ఆదివారం కూటమి ప్రచార గర్జనతో సాగుతోంది. గ్రామంలోని రంగనాథ స్వామి ఆలయం నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థి పాలబండ్ల శ్రీరాములు 12 మంది ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేపట్టిన భారీ రోడ్ షోకి తెలుగు తమ్ముళ్లు అంతా పసుపు జెండాలతో పోటెత్తారు.అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ, భారీ జనసందోహం మధ్య జరిగిన ఈ రోడ్ షోతో వేపలపర్తి పసుపుమయమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రసంగ సభలో మాట్లాడుతూ, సంచలన వ్యాఖ్యలు చేశారు.నిన్న మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతుంటే వైసీపీ సమన్వయకర్త రంగయ్య ప్రజల నుంచి కూటమి అభ్యర్థులకు వచ్చిన స్పందన చూసి ముందుగానే ఓటమిని గ్రహించి ఇంటికెళ్లి దుప్పటి కప్పుకున్నాడు.ప్రజల మధ్య చిచ్చులు పెట్టి గొడవలు సృష్టించడమే వైసీపీ పార్టీ నినాదం. అలాంటి వైసీపీ పార్టీకి గొడ్డలి పార్టీ అనే పేరే కరెక్ట్ అని మన మధ్య చిచ్చులు పెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తోంది.ఎట్టి పరిస్థితుల్లో కూడా అలాంటివి నమ్మి గొడ్డలి పార్టీకి ఓటు వేయొద్దు అని పిలుపునిచ్చారు.వేపలపర్తికి గ్రామానికి ఎమ్మెల్యే సురేంద్ర బాబు వరాల జల్లులు కురిపించారు ఇందులో వేపలపర్తిలో రూ.50 లక్షల సొంత నిధులతో కళ్యాణమండపం నిర్మించి ప్రజలకు కానుకగా అందిస్తామని ప్రకటించారు. 2028 మార్చి నాటికి బీటీపీ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇరిగేషన్ క్యాలెండర్ ఇచ్చారని తెలిపారు. కృష్ణా జలాల కోసం తమ సంస్థ దాదాపు 9 నుంచి 10 కోట్లు ఖర్చు చేసి నీళ్లు తీసుకువచ్చామని, నియోజకవర్గంలోని 140 చెరువులకు నీటిని నింపి ఈ ప్రాంతాన్ని గోదావరిలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బీటీపీ డ్యామ్ వద్ద అభివృద్ధి చేసి వ్యాపారాలు చేసుకునేలా తయారు చేస్తామన్నారు. చిన్నారులు బరువైన బ్యాగులు మోస్తూ నడుస్తుంటే చలించి, తమ సంస్థ ద్వారా తొమ్మిది, పదవ తరగతి మరియు ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు 7500 సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వైసీపీ నాయకులు అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నారని, వారికి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలంతా అభివృద్ధికి సహకరించి కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

నూతన రామాలయంలో శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు



గాలివీడు: మండలంలోని అరవీడు గ్రామం దిన్నెమీద హరిజనవాడలో నూతనంగా నిర్మించిన శ్రీరామాలయంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఆలయ నిర్మాణానికి రూ. 10 లక్షల నిధులు మంజూరు చేయించినందుకు గ్రామస్తులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం దాడిలో గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త చెన్నకేశవును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెం మండలంలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం



బాపట్ల నవంబర్ 2 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి):స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కర్లపాలెం మండలంలోని చింతాయపాలెం, గాంధీనగర్, నక్కలవారిపాలెం, గణపవరం, పెదపులుగువారిపాలెం, కట్టావాద, నర్రావారి పాలెం గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో కూటమి అభ్యర్థులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పాల్గొన్నారు. జెడ్పీటీసీ కూటమి అభ్యర్థి నక్కల లక్ష్మి, ఎంపీటీసీ అభ్యర్థులు చీరాల శ్రీనివాసరెడ్డి, కోనేటి సుందరమ్మ, యాజలి బుల్లెమ్మ, బోయిన వెంకటస్వామి ఎమ్మెల్యేతో కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే బీవీ ప్రచారం.



గోనెగండ్ల, నవంబర్ 2(ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ అభ్యర్థి బోయ తిరుపతయ్య నాయుడు, ఎంపీపీ అభ్యర్థి ఎన్. మౌనిక, ఐదుగురు ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, గ్రామాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, సాగునీటి సౌకర్యాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. చేనేత రంగానికి ఊతమిచ్చేలా బనవాసి సమీపంలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే బీవీ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తండ్రి గెలుపు కోసం చిన్నారుల ఇంటింటి ప్రచారం

గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటేయండి.. మా నాన్నను గెలిపించండి అంటూ విజ్ఞప్తి



గోనెగండ్ల, నవంబర్ 02(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ఐదో ఎంపీటీసీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న విలేఖరి గౌస్‌కు మద్దతుగా వారి ముగ్గురు చిన్నారులు అయాన్, అంజు, ఇమాన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ తండ్రిని గెలిపించాలని, గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేయాలని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను అభ్యర్థించారు. చిన్న వయసులోనే ఉత్సాహంగా ప్రచారం చేస్తున్న చిన్నారులను చూసి స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తండ్రిపై అభిమానంతో వారు చేస్తున్న వినూత్న ప్రచారం స్థానికంగా పలువురి దృష్టిని ఆకర్షించింది.

ప్రత్తిపాడులో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం

--యాళ్ల మంగాదేవి జగదీష్, రొంగల సత్యనారాయణ
మోర్త పార్వతి లాజర్‌కు మద్దతుగా ప్రచారం
--అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే సత్యప్రభ భారీ రోడ్‌షో..
--అడుగడుగునా పూలవర్షం, హారతులతో ఘన స్వాగతం
--అభివృద్ధి చేశాం.. చేస్తున్నాం.. చేస్తూనే ఉంటాం అంటూ ప్రజల్లోకి ఎమ్మెల్యే సత్యప్రభ
--భారీ మెజారిటీ సాధనే లక్ష్యంగా కూటమి శ్రేణుల్లో జోష్



కాకినాడ జిల్లా నవంబర్ 02(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ప్రత్తిపాడు నియోజకవర్గంలో కూటమి పార్టీల ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రచార బరిలోకి దిగి భారీ రోడ్‌షో నిర్వహించారు. ఎంపీపీ అభ్యర్థి యాళ్ల మంగాదేవి జగదీష్, జడ్పీటీసీ అభ్యర్థి రొంగల సత్యనారాయణ, ఎంపీటీసీ-1 అభ్యర్థి మోర్త పార్వతి లాజర్‌తో కలిసి గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. రోడ్‌షోకు గ్రామంలో అడుగడుగునా అపూర్వ స్పందన లభించింది. పలు ప్రాంతాల్లో మహిళలు ఎమ్మెల్యే సత్యప్రభతో పాటు అభ్యర్థులకు పూలమాలలు వేసి, హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ప్రజల నీరాజనాలు, కార్యకర్తల నినాదాలతో ప్రచార ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఎన్నికల్లో శ్రీరామరక్షగా నిలుస్తాయని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రానున్న రోజుల్లోనూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు. అభివృద్ధి చేశాం.. చేస్తున్నాం.. చేస్తూనే ఉంటాం అంటూ కూటమి ప్రభుత్వ ప్రగతి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. కూటమి అభ్యర్థుల గెలుపు లాంఛనమే అన్న ధీమాతో ఆగకుండా, భారీ మెజారిటీ సాధించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సత్యప్రభ ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,కూటమి నాయకులు యాళ్ల విశ్వేశ్వరరావు, యర్రాబత్తుల గోవిందు నాయుడు, అంబటి బుజ్జి, గోపిశెట్టి శ్రీను, పోలిశెట్టి శ్రీనివాస్, వెలుగుల నాని, శెట్టిబత్తుల వీరబాబు, మదినే దొరబాబు, రావూరి తాతాజీ, గోడె హరీష్, శెట్టిబత్తుల నాని, సూర్నీడి వెంకటేష్, బొబ్బర ప్రసాద్‌తో పాటు భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పొందూరు జెడ్పీటీసీ అభ్యర్థి లోలుగు కాంతారావుకు జననీరాజనం

- అభ్యర్థి లోలుగు ధనలక్ష్మి విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారం
- గతంలో వైసీపీ పార్టీ తరుపున విశేష సేవలు అందించిన నాయకుడిగా గుర్తింపు
- మండల అభివృద్ధికి చేసిన కృషికి ప్రజల్లో ఆదరణ
- గ్రామగ్రామాన పర్యటిస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తరఫున ఇంటింటా ప్రచారం







పొందూరు , జ్యోతి న్యూస్:పొందూరు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.మండల జడ్పీటీసీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న లోలుగు ధనలక్ష్మి విజయమే లక్ష్యంగా ఆమె భర్త, మాజీ జడ్పీటీసీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి లోలుగు కాంతారావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయనకు ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, జననీరాజనం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.మండలంలోని మజ్జిల పేట కోటిపల్లి, పెనుబర్తి, బావురాజుపేట, బాణెం, తానేం, దల్లిపేట, రెడ్డిపేట, ధర్మపురం తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి లోలుగు ధనలక్ష్మికి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మద్దతు తెలపాలని కోరారు.గతంలో జడ్పీటీసీ సభ్యుడిగా, పార్టీ నాయకుడిగా లోలుగు కాంతారావు అందించిన సేవలు, మండల అభివృద్ధికి చేసిన కృషి ప్రజల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయి.రాజకీయాలకు అతీతంగా ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం, అందుబాటులో ఉండే నాయకుడిగా పేరుపొందడం ఆయనకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుంది.ఈ నేపథ్యంలో గ్రామాల్లో కాంతారావుకు లభిస్తున్న ప్రజాదరణ ఎన్నికల ప్రచారానికి మరింత ఊపునిస్తోంది. పార్టీ నాయకులు సైతం సమిష్టిగా ప్రచారంలో పాల్గొంటూ ధనలక్ష్మి విజయానికి కృషి చేస్తున్నారు

మరసు తుపానుపై అప్రమత్తంగా ఉండాలి

నాలుగు రోజుల్లో 198 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం

విద్యాసంస్థలు, పరిశ్రమలకు రెండు రోజులు సెలవు.. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు



బాపట్ల నవంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మరసు తుపాను ప్రభావంతో బాపట్ల జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ సూచించారు. తుపాను పరిస్థితులు, ముందస్తు జాగ్రత్తలపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.నెల్లూరు,ప్రకాశం జిల్లాల మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో జిల్లాలో నాలుగు రోజులపాటు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ వ్యవధిలో సుమారు 198 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినట్లు వెల్లడించారు. ఇతర జిల్లాల నుంచి పంట కాల్వలు, వాగుల ద్వారా వరద నీరు బాపట్ల మీదుగా సముద్రంలోకి చేరే అవకాశం ఉన్నందున రొంపేరు, నల్లమడ కాల్వల్లో గుర్రపుడెక్క, చెత్త తొలగింపు పనులు చేపట్టినట్లు చెప్పారు. కాల్వలకు గండ్లు పడకుండా తెనాలి, వెల్లటూరు ప్రాంతాల్లో ఇసుక బస్తాలు సిద్ధం చేశామన్నారు.తుపాను ప్రభావం దృష్ట్యా నవంబర్ 2, 3 తేదీల్లో విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు సెలవులు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా పరస్పరం సహకరించుకోవాలని, పంట నష్టాన్ని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. నల్లమడ కాల్వ పరివాహక ప్రాంతాల్లో ముప్పు ఉన్న ఏడు నివాస ప్రాంతాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామన్నారు.విపత్తు సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, పశువులు, ఇతర జీవాలను సురక్షిత ప్రాంతాల్లో ఉంచుకోవాలని కోరారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేందుకు 4,200 విద్యుత్ స్తంభాలు, 106 ట్రాన్స్‌ఫార్మర్లు, 250 మంది సిబ్బందిని సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. తాగునీటిని కాచి చల్లార్చిన తర్వాతే వినియోగించాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మందుల దుకాణాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్‌కు ఫోన్ ద్వారా లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని కోరారు.మరోవైపు చీరాల, రేపల్లె మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో చీరాల మున్సిపాలిటీ ఓట్లు, రేపల్లె ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో రేపల్లె మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు మంగళవారం ఉదయం ప్రారంభమవుతుందని చెప్పారు. తొలుత పోస్టల్ బ్యాలెట్లను లెక్కించనున్నట్లు వెల్లడించారు.

మూడవ సెగ్మెంట్ లో వైసిపి ఎంపీటీసీ అభ్యర్థి పి.దాదు ఇంటింటి ప్రచారం జోరు





ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి..

సెగ్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తా దాదు

కంబదూరు నవంబర్:2 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కంబదూరు-3వ సెగ్మెంట్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి పి. దాదు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సోమవారం కంబదూరు గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ తనకు ఓటు వేసి ఎంపీటీసీగా గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా పి. దాదు మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే ఎన్నికల బరిలో నిలిచానని తెలిపారు. ఎంపీటీసీగా తనకు ఒక్క అవకాశం కల్పిస్తే మూడో సెగ్మెంట్ సమగ్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.ప్రజా సేవే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను పి. దాదు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా మద్దతే లక్ష్యంగా ... ఇంటింటా ప్రచారం





- గోకర్ణపల్లి ఎంపీటీసీ అభ్యర్థి చింతాడ సురేష్ ప్రచార జోరు
- తుంగపేట, గోరింట, గోకర్ణపల్లిలో ఇంటింటా ప్రచారం
- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:పొందూరు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గోకర్ణపల్లి గ్రామ ఎంపీటీసీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న చింతాడ సురేష్ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ప్రచారంలో భాగంగా తుంగపేట, గోరింట, గోకర్ణపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకున్నారు.గ్రామాల్లో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి మద్దతును కోరారు. ఎంపీటీసీగా తనకు అవకాశం కల్పిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాననే ఆకాంక్షతో ఓటర్లను కలిసి తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు.ఎన్నికల్లో తనను ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు గోరింట కృష్ణ , జిల్లా ప్రధాన కార్యదర్శి చింతాడ సత్యప్రసాద్ మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి ప్రసాద్ బాడాన కృష్ణారావు పైడి వైకుంఠ రావు , కూన రాజు కూన సుధీర్ వైసీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుపై ఓటేసి టీడీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

పొందూరు మండలంకేంద్రంలో అభ్యర్థుల తరుపున మాజీ ఎంపీపీ ,ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి కూన ప్రమీల విస్తృత ఎన్నికల ప్రచారం

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పొందూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. పొందూరు మేజర్ పంచాయతీ పరిధిలోని ఒకటో, రెండో, నాలుగో ఎంపీటీసీ స్థానాలకు టీడీపీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ సతీమణి,మాజీ ఎంపీపీ కూన ప్రమీల మండల కేంద్రంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఎంపీటీసీ అభ్యర్థుల తరఫున ఓటర్లను కలిశారు. ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. ముఖ్యంగా ఒకటో, రెండో, నాలుగో ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ





ఆమదాలవలస నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే బలపరిచిన టీడీపీ ఎంపీటీసీ జెడ్పీటీసీ అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు అందించాలని కోరారు.స్థానిక సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అభ్యర్థులకు ప్రజల సహకారం అవసరమని ప్రచారంలో వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఒకటో, రెండో, నాలుగో ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి, టీడీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగలదిన్నెలో వైఎస్సార్సీపీ ఎన్నికల ప్రచారం

జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల తరఫున రాజీవ్ రెడ్డి విస్తృత ప్రచారం

సందవరం, నవంబర్ 02(ప్రజా జ్యోతి): మండలంలోని నాగలదిన్నె గ్రామంలో వైఎస్సార్సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో జడ్పీటీసీ అభ్యర్థి బజారమ్మ, ఎంపీటీసీ అభ్యర్థులు భుగిడే ఈరన్న, లక్ష్మికి మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన నాడు-నేడు, రైతు భరోసా కేంద్రాలు, పెట్టుబడి సాయం వంటి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతూ, నిత్యావసర ధరల పెరుగుదలపై విమర్శలు చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్సీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బనవాసి బసిరెడ్డి, కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి, ముగితి విరుపాక్షి రెడ్డి, నాగలదిన్నె రాజేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.



అత్యవసరమైతేనే బయటకు రావాలి

- కమిషనర్ హాసిని



బాపట్ల నవంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మురసు తుపాను ప్రభావంతో పట్టణంలో భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ యం. హాసిని సూచించారు. తుపాను ఈరోజు అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము మధ్య ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావం బాపట్లపై కూడా ఉండనున్నట్లు తెలిపారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని, సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లరాదని సూచించారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలవకూడదని, తెగిపడిన విద్యుత్ తీగలను తాకరాదని హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైతే అధికారుల సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గాలులకు ఎగిరిపోయే వస్తువులను భద్రపరచుకోవాలని సూచించారు. వదంతులను నమ్మకుండా అధికారిక హెచ్చరికలను మాత్రమే అనుసరించాలని, అత్యవసర పరిస్థితుల్లో మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

పలు అభివృద్ధి పనులపై పరిశీలన



దువ్వూరు,నవంబరు02 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని 23 పంచాయతీలలో రాష్ట్రస్థాయి పర్యవేక్షకులు మీరావల్లి నేతృత్వంలో సోమవారం 20 వ విడత సామాజిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు మంది జిల్లాస్థాయి పర్యవేక్షకులతో 01-04-2025 నుండి 30-06-2026 వరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో చేసిన ఉపాధి హామీ పథకం పనులు, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా చేసిన రోడ్డు పనులు తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

తెనగల్లులో దూసుకుపోతున్న వైసీపీ ఫ్యాన్ హవా.

గ్రామ ప్రజల ఆశీర్వాదం ఎంపీటీసీ అభ్యర్థి.పద్మక్కకే.



కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:- నవంబర్ 2,2026,(ప్రజా జ్యోతి న్యూస్.) కుందుర్పి మండలం తెనగల్లు గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థి పద్మక్క శంకరప్పఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం చేస్తున్న అభ్యర్థికి మహిళలు, యువత,గ్రామ పెద్దలు బ్రహ్మరథం పడుతున్నారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీవెనలతో,మాజీ ఎంపీ,పీఏసీ సభ్యులు,కళ్యాణదుర్గం సమన్వయకర్త డా.తలారి రంగయ్య ఆశీస్సులతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు అభ్యర్థి తెలిపారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే తెనగల్లు గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని,ఒక్క అవకాశం ఇవ్వాలని పద్మక్క గ్రామ ప్రజలను కోరారు.ఈ ప్రచారంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బేతంచర్ల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి

ఎస్పీ సునీల్ శరన్



బేతంచెర్ల: నవంబర్2(ప్రజా జ్యోతి) బేతంచర్ల పట్టణంలో ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 1 నుంచి 28 వార్డుల వరకు జరిగిన పోలింగ్ బ్యాలెట్ బాక్సులను భద్రపరిచిన కౌంటింగ్ కేంద్రాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ సోమవారం పరిశీలించారు. పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, బారికేడ్లు, సీసీ కెమెరాల పనితీరు, బ్యాలెట్ బాక్సుల భద్రతను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సీఐ డి. వెంకటేశ్వరరావు కు పోలీసు అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కౌంటింగ్ కేంద్రం వద్ద 24 గంటల పాటు నిరంతర పోలీసు నిఘా కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో ఎస్పై రమేష్ బాబు , అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కూనవరంలో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం!





ఎంపీటీసీ అభ్యర్థి కొయ్యల కనక లక్ష్మి ప్రసన్న, జెడ్పీటీసీ అభ్యర్థి పాయం వెంకయ్య ఇంటింటి ప్రచారం

కూనవరం, నవంబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు): కూనవరం మేజర్ పంచాయతీ పరిధిలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కొయ్యల కనక లక్ష్మీ ప్రసన్నకు మద్దతుగా కూటమి నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ బలపరిచిన జెడ్పీటీసీ అభ్యర్థి పాయం వెంకయ్యను కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీటీసీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై, జెడ్పీటీసీ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతోందని, ఆర్‌అండ్‌ఆర్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కుందుర్పి గడ్డపై వైసీపీ జెండా ఎగర వేసేందుకు జీకే కృష్ణమూర్తి అడుగులు

జెడ్పీటీసీ అభ్యర్థి శ్రీదేవి ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి.

కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:- నవంబర్ 2,2026,(ప్రజా జ్యోతి న్యూస్). కుందుర్పి మండలంలో వైఎస్సార్సీపీ పార్టీ పట్ల అచంచలమైన గౌరవం, నిబద్ధతతో బడుగు బలహీన వర్గాల నేత జీకే కృష్ణమూర్తి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను,ఆయన అందించిన సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తూ, దిశానిర్దేశంతో ఈ ప్రచారాన్ని ముందుకు నడిపిస్తున్నారు. కుందుర్పి మండల జెడ్పీటీసీ అభ్యర్థి ఎస్.కె.శ్రీదేవి,సుదర్శన్ రెడ్డి ను అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా జీకే కృష్ణమూర్తి గ్రామ గ్రామాన పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో జగనన్న పాలనలోనే పేదవాడికి న్యాయం జరిగింది.ఆ అభివృద్ధిని కుందుర్పి మండలంలో కొనసాగించాలంటే ఫ్యాన్ గుర్తు గెలవాలి.జెడ్పీటీసీ అభ్యర్థి శ్రీదేవి గెలిస్తేనే మన గ్రామాలకు నిధులు,అభివృద్ధి వస్తుంది,అంటూ ఆయన ప్రజలకు వివరిస్తున్నారు.శ్రీదేవి సేవా దృక్పథం,సుదర్శన్ రెడ్డి అనుభవం కుందుర్పి మండల అభివృద్ధికి ఎంతో అవసరమని, అందుకే వైసీపీ శ్రేణులు అడుగడుగునా వారికి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.పార్టీ కోసం,ప్రజల కోసం అహర్నిశలు



కష్టపడే జీకే కృష్ణమూర్తి గారి నాయకత్వంలో ఫ్యాన్ సందడి మారుమోగుతుండగా,ఎంపీటీసీ అభ్యర్థులకు కూడా విశేష స్పందన లభిస్తోంది.బడుగు బలహీవర్గాల నేత జీకే. కృషమూర్తి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమానికి వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున మద్దతు కల్పిస్తున్నారు.అదే విధంగా మండలంలో అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి జెడ్పీటీసీ అభ్యర్థి శ్రీదేవి ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కుందిర్పి మండల కేంద్రంలో వైసిపి జెండా పండుగ కనబడుతోంది.ఈ



కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థులు,కన్వీనర్ లు,కార్యకర్తలు మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

శంఖవరం అభివృద్ధికి కూటమికే పట్టం కట్టండి
ఓటర్లకు పర్వత ప్రసాద్, పర్వత సురేష్,విజ్ఞప్తి



శంఖవరం, నవంబర్ 2 (ప్రజాజ్యోతి న్యూస్): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శంఖవరం మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను గమనించి ఓటు వేయాలని ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్ ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం శంఖవరం గ్రామంలో కూటమి పార్టీ శ్రేణులతో కలిసి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ శంఖవరం గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే పరిషత్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని పర్వత ప్రసాద్, పర్వత సురేష్ విజ్ఞప్తి చేశారు.

అమరుల త్యాగాల స్ఫూర్తితో విభజన హామీల సాధన కోసం పోరాడదాం
- డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 2 (ప్రజా జ్యోతి) అమరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యోగ,ఉపాధి కల్పన కోసం ముందుకు సాగుదామని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. డివైఎఫ్ఐ46 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బద్వేల్ పట్టణంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న భగత్ సింగ్ విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ జెండాను డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఆవిష్కరణ చేశారు. నాలుగు రోడ్ల దగ్గర ఉన్న డివైఎఫ్ఐ జెండాను డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు చిన్ని హాజరయ్యారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... 1980 పంజాబ్ లో ఏర్పాటైన సంఘం నేడు దేశంలోనే ఒక కోటి సభ్యత్వం తో ఉన్న అతి పెద్ద సంఘం డివైఎఫ్ఐ అన్నారు.అందరికీ విద్యా,అందరికీ ఉపాధి లక్ష్యం గా పోరాటాలు నిర్వహిస్తున్నామని.ఈ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారని అన్నారు. దేశ ఐక్యత కోసం,మతసామరస్యం కోసం డివైఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. దేశంలో నిరుద్యోగం రోజు రోజుకు పెరిగిపోతున్నది అన్నారు. పాలకులు యువతకు ఇచ్చిన వాగ్దానాలు మరిచారన్నారు. ముఖ్యంగా ప్రైవేటీకరణ పేరుతో చిన్న కుటీర పరిశ్రమలను మూసివేసి లక్షల మంది యువత ఉపాధి కోల్పోయారన్నారు. కేంద్రం రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ,వాక్ స్వాతంత్ర్యాన్ని,హరిచివేస్తున్నది అన్నారు. అందుకు ఉదాహరణ నే ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద లక్షలాది యువత ఓట్ చోరీ పై గళం విప్పితే యువత పైన పాశవిక దాడులకు పాల్పడిందన్నారు.ముఖ్యంగా విభజన హామీలు ఒక్కటి అమలు చేయలేదన్నారు.కడప ఉక్కు, ఏపీ కి ప్రత్యేక హోదా మరిచారని అన్నారు. విభజన హామీలు అమలు అయితే లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు.కానీ పాలక ప్రభుత్వాలు ఇవేవీ పట్టించుకోకుండా విభజన హామీల పై ఊసే ఎత్తడం లేదన్నారు. అమరుల త్యాగాల స్ఫూర్తితో విభజన హామీల కోసం,ఉద్యోగ,ఉపాధి కల్పన కోసం రాబోవు రోజులలో పోరాటాలు సాగిస్తామని అందులో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్ పట్టణ ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు పట్టణ నాయకులు గోవర్ధన్ అనిల్ మా భాష రాజ్ కుమార్ నితిన్ రాజా లోకేష్ రాము రెహమాన్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

5వ తేదీ శ్రీ శ్రీ శ్రీ నెమళ్ళదిన్నే హుస్సేన్ గురుని ఆరాధన మహోత్సవం



దువ్వూరు,నవంబరు02 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని మీర్జాఖాన్ పల్లె గ్రామంలో వెలసిన శ్రీ శ్రీశ్రీ నెమళ్లదిన్నె హుస్సేన్ గురుని ఆరాధన మహోత్సవం ఈనెల 5వ తేదీ గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు సంగటి తిమ్మాయ పల్లె గ్రామానికి చెందిన పోలు కుటుంబ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నుంచి పూజలు నిర్వహించబడునని, రాత్రికి భజన కార్యక్రమం కలదు అని తెలిపారు.కావున భక్తులందరూ హాజరుకావాలని పోలు కుటుంబ సభ్యులు తెలిపారు.

నాయకుడు పదవి రాకతో మొక్కు తీర్చిన టిడిపి కార్యకర్త



ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు పామిడి నవంబర్ 02 మండల పరిధిలోని టిడిపి కార్యకర్త కాళాపురం మురళి తను నమ్మిన నాయకుడు కు జడ్పీటీసీ పదవి వస్తే దేవరపల్లి శివాలయం శివునికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తానని అనుకొన్న విధంగా ఆయన నాయకుడు అయిన పల్లె శ్రీనివాసులుకి మండల జడ్పీటీసీ పదవి రావడంతో జడ్పీటీసీ పల్లె శ్రీనివాసులు కుటుంబ సభ్యులు కాళాపురం మురళి కుటుంబ సభ్యులు కలసి దేవరపల్లి శివాలయంలో శివునికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి ఇలాగే ఎప్పటికీ గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు ఈశ్వర్ ఆశీర్వాదం ఎప్పుడు ఇలాగే కొనసాగాలని ఆ పరమేశ్వరుడిని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ నల్లప్ప దేవరపల్లి నాగేష్ చంద్రశేఖర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మురసు తుపానును ఎదుర్కొనేందుకు పోలీసుల సన్నద్ధం
18 ప్రత్యేక బృందాలతో సహాయక చర్యలకు ఏర్పాట్లు



బాపట్ల నవంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మురసు తుపాను హెచ్చరికల నేపథ్యంలో బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు ఏర్పాట్లు చేపట్టింది. జిల్లాకు చేరుకున్న ఆయా బృందాల అధికారులతో సోమవారం జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి సహాయక చర్యల పై సమీక్షించారు.నెల్లూరు,ఒంగోలు మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉండటంతో రేపల్లె నిజాంపట్నం, చీరాల, బాపట్ల, చిన్నగంజాం, వేటపాలెం ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎస్పీ తెలిపారు. భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లోనూ ప్రభావం ఉండే అవకాశం ఉందని, 123 నివాస ప్రాంతాలను వర్ష ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసినట్లు చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.అత్యవసర సహాయక చర్యల కోసం 18 క్యూఆర్‌టీ బృందాలను, 224 మంది పోలీస్ సిబ్బందిని సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. తుపాను ప్రభావంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే తొలగించి రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. జాతీయ రహదారులైన ఎన్‌హెచ్-16, ఎన్‌హెచ్-216పై వాహనాల రాకపోకలను పర్యవేక్షించేందుకు పొరుగు జిల్లాల పోలీసులతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు.మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని, సూర్యలంక, రామాపురం, వాడరేవు బీచ్‌లను నవంబర్ 4 వరకు మూసివేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. తుపాను తీరం దాటిన తర్వాత కూడా వరద ముప్పు ఉండే అవకాశం ఉన్నందున నవంబర్ 3, 4 తేదీల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, విపత్తు సమయంలో పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు. అత్యవసర పోలీస్ సహాయం కోసం జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 8333813228ను సంప్రదించాలని కోరారు. కంట్రోల్ రూమ్ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలి

-- టీడీపీ నాయకులు మంద్రా శివానందరెడ్డి.





ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు నియోజకవర్గం, నందికొట్కూరు మండల పరిధిలోని వడ్డమాను, బొల్లవరం, బ్రాహ్మణకొట్కూరు గ్రామాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు.వడ్డమాను గ్రామ టీడీపీ నాయకులు సత్యంరెడ్డి, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మద్దూర్ సర్వోత్తమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు టీడీపీ సీనియర్ నాయకులు మాంద్ర శివానందరెడ్డి, టీడీపీ యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థుల గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు.ఎన్నికల సమయంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి కార్యకర్త పార్టీ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకొని బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని నాయకులు సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రచారాన్ని సమన్వయంతో నిర్వహించాలని కోరారు.జడ్పీటీసీ అభ్యర్థి, ఎంపీపీ అభ్యర్థి, ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులందరికీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమ మద్దతు తెలియజేయాలని నాయకులు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి అభ్యర్థుల తరఫున విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశాల్లో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారానికి సంబంధించిన కార్యాచరణపై చర్చించారు.

నేడు ఓట్ల లెక్కింపు.. తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

52 వార్డుల ఫలితాలపై ఉత్కంఠ

కౌంటింగ్‌కు అధికారుల సర్వం సిద్ధం

నంద్యాల:నవంబర్=02 ప్రజాజ్యోతి నంద్యాల పట్టణం మున్సిపల్ ఎన్నికల సమరం ముగియడంతో ఇప్పుడు అందరి చూపు ఓట్ల లెక్కింపుపైనే పడింది.రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026లో భాగంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 52 వార్డులకు పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం రేపు తేలనుంది.ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో గెలుపుపై ధీమా కనిపిస్తుండగా,ఫలితాల కోసం రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు నవంబర్ 3వ తేదీ ఉదయం 8 గంటలకు ఈఎన్‌సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది.ఇందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికార యంత్రాంగం సిద్ధమైంది.52 వార్డుల్లో పోటీ చేసిన వార్డు సభ్యుల అభ్యర్థులతో పాటు చైర్‌పర్సన్ అభ్యర్థుల రాజకీయ భవితవ్యాన్ని ఈ కౌంటింగ్ నిర్ణయించనుంది పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ప్రజాతీర్పు ఎవరికి అనుకూలంగా మారుతుందన్నది ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది.నవంబర్ 1న జరిగిన పోలింగ్‌లో నంద్యాల మున్సిపాలిటీలో 62.49 శాతం ఓటింగ్ నమోదైనట్లు నివేదికలు వెల్లడించాయి.దీంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల్లో గెలుపోటములపై ఉత్కంఠ నెలకొంది మరోవైపు ఎన్నికల ప్రచారంలో హోరాహోరీగా తలపడిన అభ్యర్థులకు రేపటి కౌంటింగ్ అసలైన పరీక్షగా మారనుంది. నంద్యాల ప్రజలు ఎవరికి పట్టం కట్టారు.. ఎవరికి షాక్ ఇవ్వనున్నారు.. ఏ పార్టీకి ఆధిక్యం దక్కనుంది.. చైర్‌పర్సన్ పీఠాన్ని ఎవరు దక్కించుకోనున్నారు.. అన్న ప్రశ్నలు నంద్యాల రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి అభ్యర్థులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కౌంటింగ్ కార్యక్రమానికి హాజరుకావాలని మున్సిపల్ కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా,ప్రశాంతంగా జరిగేలా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది రేపు ఉదయం 8 గంటలకు మొదలయ్యే ఓట్ల లెక్కింపు.



మధ్యాహ్నానికల్లా నంద్యాల రాజకీయ ముఖచిత్రాన్ని మార్చనుందా..??అధికార పక్షానికి ప్రజలు అండగా నిలిచారా.. ప్రతిపక్షానికి అవకాశం ఇచ్చారా.. అన్నది తేలిపోనుంది మొత్తానికి రేపటి తీర్పుతో ఎవరి రాజకీయ భవిష్యత్తు ప్రకాశిస్తుందో..!! ఎవరి ఆశలు ఆవిరవుతాయో వేచి చూడాల్సిందే

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు



ప్రజాజ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు పట్టణం లో ని తహశీల్దార్ కార్యాలయం వద్ద స్పందన కార్యక్రమం జరుగు సమయంలో ఆంధ్రప్రదేశ్ మేనేజ్డ్ స్టాప్ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన మరియు స్టాల్ ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ కు విశేష స్పందన లభించింది. ఈ స్టాల్ ను తహశీల్దార్ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన వినియోగదారులకు అమ్ముటకు ఈ స్టాల్ నిర్వహించడం జరిగిందని, ప్రతి సోమవారం వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద నిర్వహిస్తా మని తెలిపారు. దీని ద్వారా పల్లెల్లో పండిన పంటలు పట్టణ వినియోగదారులకు, అదేవిధంగా సంపద పట్టణాల నుండి పల్లెలోని రైతులకు నేరుగా చేరటానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోమధు లత, బొల్లవరం యూనిట్ సభ్యులు సువర్ణబాయ్, ఆదిలక్ష్మి, బ్యులా ,చెంద్రీ క,ఇంచార్జ్ కరీములా శేకాద్రి, పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల శిక్షణను పరిశీలించిన ఆర్డీఓ శ్రీనివాసులు



అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని రాయచోటి ఆర్డీఓ శ్రీనివాసులు పరిశీలించారు. త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఉపాధ్యాయులకు అందిస్తున్న శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాలివీడు మండలంలో మొత్తం 51 పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల విధుల నిర్వహణకు 122 మంది ఉద్యోగులను కేటాయించినట్లు తెలిపారు. వీరిలో 102 మంది పోలింగ్ విధులు నిర్వహిస్తారని, మరో 20 మందిని రిజర్వ్ సిబ్బందిగా అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.

స్థానిక ఎన్నికల సందర్భంగా ప్రత్యేక చెక్ పోస్ట్



చింతూరు నవంబర్ 2 ప్రజా జ్యోతి ప్రతినిధి రాజుపూసం స్థానిక జెడ్ పి టి సి, ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా పోలీస్‌అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేసారు. పోలీస్ ఉన్నతాధికారులైన జిల్లా ఎస్పీ చక్రవర్తి, ఏ ఎస్ పి ఉదయపావని ఆదేశాల మేరకు చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్ ఎర్రం పేట గ్రామంలోని 328 జాతీయ రహదారి మూల మలుపు వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మద్యం, ప్రత్యేక బహుమతులు,చీరలు, పైకం(క్యాష్) ఇతరత్రా బహుమతులు ఓటర్లకు పంపిణి చేయకుండా నిరోధించటానికి ఈ చెక్ పోస్ట్ ను ప్రారంభించినట్లు సిఐ గోపాలకృష్ణ, ఎస్ఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేస్తే కేసులు పెడుతున్నామని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కచ్చితంగా ఉండాలని, లేనిచో వాహనాన్ని సీజ్ చేస్తామని, కేసులు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ, యస్ ఐతో పాటు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల క్రీడాభివృద్ధికి ఎస్ఐ లోకేష్ కుమార్ చేయూత..

విద్యార్థుల విజ్ఞప్తికి తక్షణ స్పందన.. రూ.5 వేల విలువైన వాలీబాల్ క్రీడా సామగ్రి సొంత ఖర్చులతో అందజేత



కంబదూరు నవంబర్:2(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు: విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, వారి ప్రతిభకు ప్రోత్సాహం అందించాలనే సంకల్పంతో కంబదూరు ఎస్ఐ లోకేష్ కుమార్ తన ఉదారతను చాటుకున్నారు. కంబదూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వాలీబాల్ క్రీడలపై ఆసక్తి చూపుతూ, అవసరమైన క్రీడా సామగ్రి అందించాలని ఎస్ఐను కోరారు. విద్యార్థుల విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన ఆయన, తన సొంత నిధులతో రూ.5 వేల విలువైన వాలీబాల్ క్రీడా సామగ్రిని కొనుగోలు చేసి సోమవారం కళాశాలకు వెళ్లి అధ్యాపక బృందం సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఉన్నత ప్రమాణాలు సాధించడంతో పాటు క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసం, ప్రశాంతతను అందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, స్నేహభావం, సద్భావన వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని హితవు పలికారు.చిన్నతనంలో ఏర్పడిన అలవాట్లే భవిష్యత్తు జీవితానికి పునాదులవుతాయని, తల్లిదండ్రులు, గురువులు చూపిన మార్గంలో నడుస్తూ మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు, చెడు మార్గాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తన, సానుకూల ఆలోచనలతో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల అభ్యర్థనకు తక్షణమే స్పందించి సొంత నిధులతో క్రీడా సామగ్రి అందించిన ఎస్ఐ లోకేష్ కుమార్‌ను కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు అభినందించారు.

ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేని పాలక,ప్రతిపక్ష పార్టీలు

ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి రాఘవేంద్ర సిపిఎం ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అధికార తెలుగుదేశం ప్రతిపక్ష వైయస్సార్సీపీకి చిత్తశుద్ధి లేదని ఎన్నికలప్పుడే ప్రజా సమస్యలు గుర్తొస్తాయని వారికి ఓటు ద్వారానే సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి వీర శేఖర్ పేర్కొన్నారు..సోమవారం నాడు మండలంలో వివిధ గ్రామాల్లో సిపిఎం పార్టీ జడ్పిటిసి అభ్యర్థి బోయ పావని విజయాన్ని కాంక్షిస్తూ వారు ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ మండలంలో ప్రజానీకం సరైన సాగునీరు తాగునీరు విద్య వైద్యం రోడ్లు మంచి మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతుంటే ఆయా రాజకీయ పార్టీలు మాత్రం ఎన్నికలప్పుడే సమస్యలను ప్రస్తావిస్తున్నారని విమర్శించారు ఆంజనేయ నుండి దేవనకొండ మండలానికి రావలసిన సాగునీటి వాటా ఏమైందని గతి 15 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పాలకులు ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన పేర్కొన్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రమే సమస్యలు గుర్తొస్తున్నాయని అధికారులు ఉన్నప్పుడు ఆర్భాటాలు చేస్తున్నారని అందుకే వీరికి ఓటు ద్వారా సమాధానం చెప్పాలని ఆయన పేర్కొన్నారు మండల ప్రజానీకానికి నిత్యం అందుబాటులో ఉంటూ రైతుల



సమస్యలను ప్రస్తావిస్తూ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పేర్కొన్నారు సిపిఎం పార్టీ అభ్యర్థులు గెలవడం ద్వారా మండలంలో సాగునీరు తాగునీరు ఉపాధి విద్య వైద్యం రోడ్లు వంటి సమస్యలపై కచ్చితత్వంతో కూడిన సేవ చేస్తామని అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటామని ఆయన పేర్కొన్నారు ఈనాటి కార్యక్రమంలో పల్లె దొడ్డి వెంకటాపురం బుర్రకుంట బైరవకుంట జిల్ల బుడకల కప్పట్రాళ్ల నెల్లిబండ బండగట్టు గ్రామాల్లో వారు ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రంగారెడ్డి దస్తగిరి గోపాలు రవిచంద్ర రంగస్వామి రాజు తదితరులు పాల్గొన్నారు

వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి విస్తృత ఎన్నికల ప్రచారం

హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: నవంబర్ 02: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: హిందూపురం మండలం చౌళూరు పంచాయితీ అస్నాబాద్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా హిందూపురం రూరల్ మండల జెడ్పీటీసీ అభ్యర్థి పి సావిత్రమ్మ ను చౌళూరు గ్రామ స్థానిక ఎంపీటీసీ అభ్యర్థి ఎస్ కీర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



జక్కసానికుంట్ల ఎంపీటీసీ కూటమి అభ్యర్థి ప్రమీలకు విస్తృత ప్రచారం



(ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 2 పాపిలి: జక్కసానికుంట్ల ఎంపీటీసీ కూటమి అభ్యర్థి కె.బి. ప్రమీల ని గెలిపించాలని కోరుతూ ఈరోజు నల్లమేకలపల్లి, రాసవాండ్లపల్లి, రాంపురం, జక్కసానికుంట్ల గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కె.బి. దామోదర్ నాయుడు, బీజేపీ మండల ఇంచార్జి అంబంటి సుబ్బారెడ్డి, కె.సి. మద్దిలేటి, రామచంద్ర నాయుడు, నాగార్జున, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, హరి తదితరులు పాల్గొన్నారు.

తొలి వారాంతంలోనే రూ.75 కోట్ల వసూళ్లు.. వెంకటేశ్ 'ఆదర్శ కుటుంబం' బ్లాక్‌బస్టర్ !

విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వచ్చిన 'ఆదర్శ కుటుంబం' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. విడుదలైన తొలి వారాంతంలోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.75 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా చిత్ర బృందం 'బ్లాక్‌బస్టర్' అంటూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. దీంతో వెంకటేశ్ అభిమానులు, చిత్ర బృందం ఈ విజయాన్ని ఆనందంగా జరుపుకుంటున్నారు. చాలా కాలం తర్వాత వెంకటేశ్, త్రివిక్రమ్ కలిసి పనిచేయడంతో ఈ సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో రూపొందిన ఈ చిత్రంలో వెంకటేశ్‌కు జోడీగా శ్రీనిధి శెట్టి నటించారు. నివేదా పేతురాజ్, రావు రమేశ్, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని చిత్ర బృందం ప్రకటించింది. తొలి వారాంతానికే ప్రపంచవ్యాప్తంగా రూ.75 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం సినిమాకు లభిస్తున్న ఆదరణను తెలియజేస్తోంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని నిర్మాతలు ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో 'బ్లాక్‌బస్టర్' అని ప్రకటిస్తూ వసూళ్ల వివరాలను వెల్లడించారు. విదేశీ మార్కెట్‌లోనూ 'ఆదర్శ కుటుంబం'కు మంచి స్పందన లభిస్తోంది. ముఖ్యంగా అమెరికాలో ఈ సినిమా ఇప్పటికే 10 లక్షల డాలర్లకు పైగా వసూళ్లు సాధించింది. మరోవైపు దేశీయంగా ప్రముఖ టికెట్ బుకింగ్ వేదిక బుక్‌మైషోలోనే 10 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర బృందం పేర్కొంది. ఈ లెక్కలు సినిమాకు ప్రేక్షకుల నుంచి లభిస్తున్న ఆదరణను తెలియజేస్తున్నాయి. తొలి వారాంతంలో మంచి వసూళ్లు సాధించినప్పటికీ, సోమవారం నుంచి సినిమా వసూళ్లు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. సాధారణంగా వీకెండ్ హాలీడేస్‌లో థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే వీక్ డేస్‌లోను అదే స్థాయిలో ప్రేక్షకులను ఆకర్షించగలిగితే సినిమా వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉంటుంది. కుటుంబ ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుని రూపొందిన ఈ చిత్రానికి వచ్చే రోజుల్లో ఎలాంటి ఆదరణ లభిస్తుందో చూడాలి. తొలి వారాంతంలో రూ.75 కోట్ల మార్కును అందుకున్న 'ఆదర్శ కుటుంబం' వసూళ్లు మరింత పెరిగి కొత్త రికార్డులు సృష్టిస్తాయా? అనేది ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.



ప్రేమలో దారుణంగా మోసపోయా, డిప్రెషన్‌లోకి వెళ్లా.. జీవితంలోని చేదు అనుభవాన్ని బయటపెట్టిన రెజీనా!



గ్లామరస్ పాత్రలకే పరిమితం కాకుండా, విభిన్నమైన కథలు, పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రెజీనా కసాండ్రా. కథానాయికగా మాత్రమే కాకుండా ప్రతినాయిక ఛాయలున్న పాత్రల్లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం నయనతార ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మూకుత్తి అమ్మన్ 2' సినిమాలో కీలకమైన ప్రతికూల ఛాయలున్న పాత్రలో కనిపించనున్నారు. తెలుగులో ఈ చిత్రం 'మహాశక్తి' పేరుతో విడుదల కానుంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న రెజీనా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. గతంలో ప్రేమలో ఎదురైన చేదు అనుభవం తనను ఎంతగా కుంగదీసిందో వివరించారు. తన గత ప్రేమ బంధం గురించి మాట్లాడుతూ.. 2020లో తన జీవితంలో ఊహించని సంఘటన చోటుచేసుకుందని రెజీనా వెల్లడించారు. ప్రేమ బంధం అర్ధాంతరంగా ముగియడంతో పాటు, ఆ సంబంధంలో తాను తీవ్రంగా మోసపోయానని చెప్పారు. ఆ పరిణామం తనపై తీవ్ర మానసిక ప్రభావం చూపిందని, కొంతకాలం డిప్రెషన్‌తో బాధపడ్డానని తెలిపారు. ఆ బాధ నుంచి బయటపడటానికి చాలా సమయం పట్టిందని, ఆ అనుభవం తర్వాత కొంతకాలం ఎలాంటి కొత్త ప్రేమ బంధంలోకి వెళ్లకూడదని నిర్ణయించుకున్నానని రెజీనా పేర్కొన్నారు. ఆ సమయంలో ఎదురైన మానసిక సంఘర్షణ తన జీవితాన్ని మరో కోణంలో ఆలోచించేలా చేసిందని వివరించారు. కష్టకాలం నుంచి బయటపడటానికి తనకు తానే సమయం కేటాయించుకోవడం ఎంతో ఉపయోగపడిందని రెజీనా చెప్పారు. ఇతరుల నుంచి ప్రేమ, ఆదరణ, ఓదార్పు ఆశించే ముందు మనల్ని మనం ప్రేమించుకోవడం నేర్చుకోవాలని సూచించారు. ప్రేమలో ఎదురైన వైఫల్యాలే కాకుండా, చాలామంది యువతులు జీవితంలో ఏదో ఒక దశలో లైంగిక వేధింపులు, ఇతర చేదు అనుభవాలను ఎదుర్కొంటున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. తన స్నేహితులతో మాట్లాడినప్పుడు ఇలాంటి సమస్యలు ఎంత విస్తృతంగా ఉన్నాయో అర్థమైందని తెలిపారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు బాధితులు తమనే తాము నిందించుకోవద్దని రెజీనా సూచించారు. 'నాకే ఎందుకు ఇలా జరిగింది?' అని ఆత్మన్యూనతకు గురికాకుండా, జరిగిన విషయాలను మనసులో దాచుకోకుండా నమ్మకమైన వారితో పంచుకోవాలని చెప్పారు. ధైర్యంగా తమ బాధను బయటపెట్టినప్పుడే ఆ చేదు అనుభవాల నుంచి బయటపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

రామ్ చరణ్ 'ఆర్‌సీ 17'పై మరో ప్రచారం.. గుజరాతీ బ్లాక్‌బస్టర్ రీమేక్ అంటూ టాక్స్..!

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమాపై రోజుకో ఆసక్తికరమైన వార్త తెరపైకి వస్తోంది. 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు పూర్తికాగా, విడుదలైన ప్రీ లుక్ పోస్టర్ మరింత ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ఈ సినిమా కథపై మరో ప్రచారం మొదలైంది. గుజరాతీలో సంచలనం సృష్టించిన 'లాలో' చిత్రానికి ఇది రీమేక్ అంటూ వార్తలు వైరల్ అయ్యాయి. కానీ ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తెలుస్తోంది. 'ఆర్‌సీ 17' ప్రీ లుక్ పోస్టర్ విడుదలైనప్పటి నుంచి సినిమా కథపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పోస్టర్‌లో ఉపయోగించిన రంగులు, చిత్రీకరణ శైలి నేపథ్యంలో ఈ సినిమాలో పౌరాణిక అంశాలు ఉండబోతున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా రామ్ చరణ్ శ్రీకృష్ణుడి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఈ విషయాలపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉండగా, గుజరాతీలో విడుదలై విజయం సాధించిన 'లాలో' (2025) సినిమాను తెలుగులో రామ్ చరణ్‌తో రీమేక్ చేయబోతున్నారంటూ వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఈ ప్రాజెక్టే సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఆర్‌సీ 17' అని ప్రచారం మొదలైంది. దీంతో అభిమానుల్లోనూ ఆసక్తి పెరిగింది. అయితే ఈ రెండు సినిమాలకు ఎలాంటి సంబంధం లేదని తెలుస్తోంది. సుకుమార్ 2024 మార్చిలోనే రామ్ చరణ్‌తో తన తదుపరి సినిమాను ప్రకటించారు. అప్పటి నుంచే ఈ చిత్ర కథపై ఆయన పని చేస్తున్నారు. 'లాలో' విడుదలకు ముందే 'ఆర్‌సీ 17' కథలోని కీలక భాగాన్ని సుకుమార్ సిద్ధం చేసినట్లు సమాచారం. అందువల్ల ఈ సినిమా గుజరాతీ చిత్రానికి రీమేక్ అనే ప్రచారానికి ఆధారం లేదని స్పష్టమవుతోంది. మరోవైపు 'లాలో' చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేయబోతున్నారనే వార్తలు కూడా వినిపించాయి. అయితే ఆ రీమేక్‌లో రామ్ చరణ్ నటించడం లేదని, మరో హీరో ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో 'ఆర్‌సీ 17'ను 'లాలో' రీమేక్‌గా పేర్కొంటూ వస్తున్న వార్తలకు తెరపడినట్లయింది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,